




# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 11 | సంచిక : 46 | పేజీలు : 8+8 | ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ : పి. గౌతమి | ఆదివారం 20 అక్టోబర్ 2024

Published form Medchal Malkajgiri, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda


## గ్రూప్-1 పరీక్షలు జరుగుతాయి...

### అభ్యంతరాలుంటే సుప్రీంకోర్టుకు వెళ్లవచ్చు: డీజీపీ జితేందర్

- గ్రూప్-1 మెయిన్స్ కోసం పటిష్ఠ బందోపస్త్ ఏర్పాటు చేశామన్న డీజీపీ
- పరీక్షలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని వెల్లడి
- నిరసన పేరుతో రోడ్ల పైకి వచ్చి ప్రజలను ఇబ్బంది పెడతామంటే కుదరదని వ్యాఖ్య




**హైదరాబాద్ పెన్ పవర్:**కోర్టు ఆదేశాల ప్రకారమే గ్రూప్-1 పరీక్షలు జరుగుతాయని, హైకోర్టు ఆదేశాలపై అభ్యంతరాలు ఉంటే సుప్రీంకోర్టును ఆశ్రయించవచ్చునని తెలంగాణ డీజీపీ జితేందర్ వెల్లడించారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... గ్రూప్-1 మెయిన్స్ కోసం పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

వివరాలు 2లో..



# 'గ్రూప్-1' ఆందోళన ఉద్రిక్తం

## సెక్రటేరియట్ వద్ద అభ్యర్థుల నిరసన

- రోడ్డుపై బైఠాయించిన కేంద్ర మంత్రి బండి
- సంజయ్ అదుపులోకి తీసుకున్న పోలీసులు
- బీజేపీ ఆఫీసు వద్ద వదిలేసిన వైనం
- సచివాలయం వద్ద తోపులాట
- తెలుగు తల్లి ఫ్లై ఓవర్ వద్ద బీఆర్ఎస్ నేతల అరెస్ట్

**హైదరాబాద్ పెన్ పవర్:**గ్రూప్1 మెయిన్స్ పరీక్షలు వాయిదా వేయాలని, జీవో 29ని రద్దు చేయాలని కోరుతూ అభ్యర్థులు చేపట్టిన ఆందోళనతో ఉద్రిక్తత నెలకొంది. సమ స్యపై అభ్యర్థులతో మాట్లాడేందుకు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ అశోక నగర్కు వచ్చారు. ఈ విషయం తెలుసుకున్న అభ్యర్థులు భారీగా తరలివచ్చి బండి సంజయ్ కి విషయాన్ని వివరించారు. అనంతరం వారితో కలిసి సంజయ్ పాద యాత్రగా సచివాలయానికి బయల్దేరారు. ఈ ర్యాలీని లిబర్టీ వద్ద పోలీసులు అడ్డుకు న్నారు. దీంతో లోయర్ ట్యాంక్ బండ్ ప్రాంతంలో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. ఈ సందర్భంగా పోలీసుల తీరుపై బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎంను కలిసి వాస్తవాలు వివరించేందు కు వెళ్తున్నామని చెప్పారు. సచివాలయా నికి వెళ్లి తీరుతామని స్పష్టం చేశారు. దీంతో పోలీసులు బండి సంజయ్ను అదుపులోకి తీసుకొని.. బీజేపీ ఆఫీసు వద్ద వదిలి పెట్టారు. అంతకు ముందు సీఎం రేవంత్ రెడ్డి నుంచి బండి సంజయ్ కి ఫోన్ వచ్చింది. జీవో నెం. 29 గురించి చర్చిద్దామని చెప్పారు. ఇదిలా ఉండగా బీఆర్ఎస్ నేతలు గ్రూపు! అభ్యర్థులకు మద్దతుగా ఆందోళనకు దిగారు. తెలు గుతల్లి ఫ్లై ల్లి ఫ్లై ఓవర్ 5 వద్ద బీఆర్ఎస్ నేతలు ఆందోళన చేపడుతుంటే పోలీసులు అరెస్ట్ చేశారు. తెలుగు తల్లి ఫ్లై ఓవర్ నుంచి సచివాలయం వైపు వెళు న్న శ్రీనివాస్ గౌడ్, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, దాసోజు శ్రవణ్ లను అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా నిరుద్యోగులు బీఆర్ఎస్ నేతలారా గో



బ్యాక్ అంటూ నినాదాలు చేశారు. మరోవైపు గ్రూపు 1 అభ్యర్థుల ఆం దోళనతో సచివాలయం వద్ద పోలీసులు భారీ మోహరించారు. గ్రూపు ! అభ్యర్థు లు సచివాలయం వద్దకు చేరుకున్నారు. పోలీసులు, గ్రూపు, అభ్యర్థుల మధ్య తోపులాట జరిగింది. దీంతో కాస్త ట్రాఫిక్ జామ్ అయింది. బీజేపీ మహిళా లీడర్లను, ఏబీవీపీ లీడర్లను అదుపులోకి తీసుకుని గ్రూప్స్ అభ్యర్థులను పోలీసులు చెదరగా ట్టారు. అనంతరం ఆందోళనకారులను అక్కడి నుంచి పంపించి వేశారు.

## తక్షణమే డీజీపీని తొలగించండి

### రాష్ట్ర ప్రభుత్వానికి ఈసీ ఆదేశం




**హైదరాబాద్ పెన్ పవర్:**రాంచీ: జార్ఖండ్ లో అసెంబ్లీ ఎన్నికల కోలాహలం షూరు అయ్యింది. జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను 2024, అక్టోబర్ 15వ తేదీన కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించడంతో రాష్ట్రంలోని అన్ని ప్రధాన పార్టీలు ఎన్నికల కసరత్తులో మునిగిపోయాయి. ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఈసీ సైతం యాక్షన్ స్టార్ట్ చేసింది. ప్రభుత్వ అధికారుల బదిలీలు, నియమాకాలపై ఫోకస్ పెట్టింది. ఈ క్రమంలోనే జారండ్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ)పై ఈసీ వేటు వేసింది. జార్ఖండ్ తాత్కలిక డీజీపీ అనురాగ్ గుప్తాను తక్షణమే యాక్టింగ్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ పదవి నుండి తొలగించాలని

వివరాలు 2లో..

## మూడు నెలలు మూసీ పక్కనే ఉంటా

### రేవంత్ రెడ్డి సవాల్‌కు సిద్ధమేనన్న కేటీఆర్

- మూసీ పక్కనే ఉండాలని రేవంత్ రెడ్డి సవాల్ చేశారన్న కేటీఆర్
- రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తోంది బ్యూటిఫికేషన్ కాదు... లూటిఫికేషన్ అని వ్యాఖ్య
- నాగోల్‌లో మురుగు శుద్ధి కేంద్రాన్ని పరిశీలించిన కేటీఆర్



వివరాలు 2లో..

## వైసీపీ మాజీ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణపై ఈడీ దాడులు



- విశాఖలోని ఇల్లు, కార్యాలయాల్లో సోదాలు
- ఎంవీవీ ఆడిటర్ ఇంట్లో కూడా తనిఖీలు
- ప్రస్తుతం ఇంట్లో లేని ఎంవీవీ

వివరాలు 2లో..

## ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు నివాసంపై డ్రోన్ దాడి

- అత్యాధునిక గగనతల రక్షణను దాటుకొని వచ్చిన డ్రోన్
- దాడి సమయంలో ఇంట్లో లేని ప్రధాని నెతన్యాహు, ఆయన భార్య
- నిర్ధారించిన ఇజ్రాయెల్ ప్రభుత్వ అధికారులు



**హైదరాబాద్ పెన్ పవర్:** హిజ్బుల్లా స్థావరాలను సమూ లంగా ధ్వంసం చేయడం లక్ష్యంగా లెబనాన్‌లో దాడులు కొనసాగిస్తున్న ఇజ్రాయెల్‌కు బిగ్ షాక్ తగిలింది. ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు నివాసం టార్గెట్‌గా డ్రోన్ దాడి జరిగింది. కీలకమైన ఈ పరిణామాన్ని ఇజ్రాయెల్ ప్రభుత్వ అధికారులు కూడా నిర్ధారిం చారు. సిజేరియాలో ఉన్న ప్రధాని నెతన్యాహు ఇల్లు లక్ష్యంగా డ్రోన్‌ను ప్రయోగించారని, అత్యాధునిక గగనతల రక్షణను దాటి మరీ ఈ డ్రోన్ వచ్చిందని అధికారులు తెలిపారు. లెబనాన్ నుంచి ఈ డ్రోన్‌ను ప్రయోగించారు.కాగా దాడి ఘటన జరిగిన సమయంలో ప్రధాని

వివరాలు 2లో..

## రంగారెడ్డి జిల్లా మాజీ కలెక్టర్‌కు ఈడీ సమన్లు



**హైదరాబాద్ పెన్ పవర్:** రంగారెడ్డి జిల్లా మాజీ కలెక్టర్ అమోయ్ కుమార్‌కు కేంద్ర దర్యాప్తు సంస్థ నుంచి నోటీసులు వచ్చాయి. భూకేటాయింపులకు సంబంధించి ఆయనకు ఈడీ సమన్లు జారీ చేసింది. ఈ నెల 22 లేదా 23వ తేదీన అధికారుల ఎదుట విచారణకు హాజరు కావాలని పేర్కొంది.

## బీఆర్ఎస్ కాళ్లలో కట్టెలు పెట్టినా ఏది ఆగదు



**హైదరాబాద్ పెన్ పవర్:**ఈనెల చివరి నాటికి రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గానికి తొలివిడతగా 3,500 నుంచి 4 వేల ఇండ్ల మంజూరు చేయబోతున్నామని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. వచ్చే నాలుగేండ్లలో 20 లక్షల ఇండ్లకు

వివరాలు 2లో..

## కేటీఆర్,హరీశ్ అక్రమాలు తేలుస్తాం

**హైదరాబాద్ పెన్ పవర్:**చార్మినార్ వద్ద రాజీవ్ గాంధీ 34వ సద్భావన యాత్ర సంస్మరణ దినోత్సవం జరిగింది. ఈ సద్భావన యాత్రలో సీఎ రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... . కులాలను మతాలను ఏకం చేయడానికే రాజీవ్ సద్భావన యాత్ర ఏర్పాటు చేశామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్‌ప్రభుత్వం పేదలను అక్కున చేర్చుకుంటే.. బీఆర్ఎస్ నేతలు గుండెలు బాదుకుంటున్నారన్నారు. చెరువుల్లో పూడిక తీసే పనిని హైడ్రా చేస్తుందన్నారు. ప్రభుత్వ అనుమతులు ఉన్న వారికి ఎలాంటి ఇబ్బందులు ఉండవన్నారు. మూసీలో ఉన్నవారికి డబుల్ ఇంటితో పాటు రూ, 2 లక్షలు ఇస్తున్నామన్నారు, సోనియా గాంధీ ప్రధాని పదవినే త్యాగం చేస్తే.... కేసీఆర్ కుటుంబం తెలంగాణను దోచుకుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మత

వివరాలు 2లో..



## ఓడిపోయాక బీఆర్ఎస్ వాళ్లు వేరే దేశానికి వెళ్లి బ్రతుకుతారని భావించా

- బీఆర్ఎస్ వాళ్లు ఇంకా సిగ్గులేకుండా రోడ్ల మీద తిరుగుతున్నారని ఎద్దేవా
- బీఆర్ఎస్ హయాంలో పథకాల పేర్లతో రూ.7 లక్షల కోట్లు దోచుకున్నారని విమర్శ
- కేటీఆర్, హరీశ్ రావుకు రాజకీయాలు చేయడం తెలుసా? అని ఆగ్రహం



**హైదరాబాద్ పెన్ పవర్:** అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నిక ల్లో ఓడిపోయిన తర్వాత బీఆర్ఎస్ వాళ్లు వేరే దేశానికి వెళ్లి బ్రతుకుతారని భావించానని... కానీ సిగ్గు లేకుండా ఇంకా రోడ్ల మీద తిరుగుతున్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తీవ్రవ్యాఖ్యలు చేశారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... కాళేశ్వరం ప్రాజెక్టు, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ ఇలా వివిధ పథకాల పేర్లతో రూ.7 లక్షల కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. వంద అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చామని కేటీఆర్ విమర్శలు చేస్తున్నారని, కానీ మేం చేసేదే చెప్పామన్నారు. "అరె పిచ్చి కేటీఆర్... మీలాగా అమలు చేయలేని హామీలు మేం ఇవ్వలేదు. ఎంత కష్టమైనా నెల మొదటి రోజే ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నాం"

వివరాలు 2లో..

# మూడు నెలలు మూసీ పక్కనే ఉంటా

**హైదరాబాద్ పెన్ పవర్:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సవాల్‌పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. కేటీఆర్, హరీశ్ రావు మూడు నెలల పాటు మూసీ పరీవాహక ప్రాంతంలో ఉండాలని, అక్కడ ఉంటే కనుక వారు చెప్పినట్లు తాను నడుచుకుంటానని సీఎం ఇటీవల అన్నారు. ఈ సవాల్‌ను కేటీఆర్ స్వీకరించారు. మూసీ పక్కన మూడు నెలలు ఉండేందుకు తాము సిద్ధమన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తోంది బ్యూటిఫికేషన్ కాదని... లూటిఫికేషన్ అని అన్నారు. నాగోల్‌లోని మురుగు శుద్ధి కేంద్రాన్ని మాజీ మంత్రులు, జీహెచ్ఎంసీ పరిధిలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి కేటీఆర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... నాడు రూ.386 కోట్లతో కేసీఆర్ ప్రభుత్వం 31 మురుగు శుద్ధి కేంద్రాలను నిర్మించేందుకు సిద్ధమైందన్నారు. వారసత్వ సంపదలను కాపాడుతూనే అభివృద్ధి చేయవలసిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంటుందని పేర్కొన్నారు. రూ.545 కోట్లతో 15 బ్రిడ్జిలు నిర్మించిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. మూసీ నిర్వాసితులకు ఇస్తున్న ఇళ్లు కూడా కేసీఆర్ నిర్మించిన డబుల్ బెడ్రూం ఇళ్లే అన్నారు. మూసీ పక్కన మూడు నెలల పాటు ఉండాలని తనకు రేవంత్ రెడ్డి సవాల్ విసిరారని, ఆయన సవాల్‌కు తాను సిద్ధమే అన్నారు. దమ్ముంటే మూసీ నది లోతు పెంచి... కోల్‌కతా వంటి నగర నిర్మాణం చేయాలన్నారు. మూసీ బాధితులకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని, వారి తరఫున న్యాయపోరాటం చేస్తామన్నారు.

## ఎడిటర్ వ్యూ

# అమెరికా డ్రామా... కెనడా ఓవరాక్షన్

భారత్.. ఇప్పుడు ప్రపంచ దేశాలన్నీ కలవరిస్తున్న పేరు. ఒక విధంగా, అభివృద్ధి చెందుతున్న దేశాల్లో అత్యంత వేగంగా పరుగులు పెడుతున్న దేశం కూడా భారతదేశమే. ప్రపంచ ఉద్రిక్తతల మధ్య శాంతి జెండాను పట్టుకొని, సగర్వంగా ముందుకు నడుస్తున్న దేశం. అంతర్జాతీయ వేదికలపై అగ్రదేశాలతో సమానమైన స్థానాన్ని దక్కించుకుంటున్న దేశం. అయితే, ఈ సామర్థ్యమే పాశ్చాత్య దేశాలను భయపెడుతుందా..? అందుకే, భారత్‌పై నిందారోపణలు చేస్తున్నారా..? మొన్నటి వరకూ కెనడా, భారత్‌లకే పరిమితమైన వివాదంలో ఇటీవల అమెరికా కాలుపెట్టింది. ఒక విధంగా, కెనడాకు, భారత్‌కు మధ్య పుల్ల పెట్టింది అమెరికానే అనే వాదనలూ ఉన్నాయి. ఇప్పుడు చూస్తే, బ్రిటన్ కూడా తగుదునమ్మా అని తల దూర్చడానికి వచ్చింది. దీనికి తోడు.. తాజాగా ఫారిన్ ఇంటర్‌ఫరెన్స్ కమిషన్ ముందు కెనడా ప్రధాని ట్రూడో విచిత్రమైన వాదన చేశాడు. చైనా, రష్యా బ్రాకెట్‌లో ఇండియాను దూర్చడానికి తెగ ప్రయత్నించాడు. అందుకే.. కాస్త లోతుగా వెళ్లి ఆలోచిస్తే చాలా అనుమానాలు కలుగుతున్నాయి. ఒక వైపు కెనడా ఓవరాక్షన్ చేస్తుంటే.. మరోవైపు, అమెరికా డ్రామాలు స్పష్టంగానే తెలుస్తున్నాయి. ఇప్పుడిక, యూరప్ కూడా ఇండియాపై ఆరోపణలు చేయడానికి రెడీ అవుతోంది. ఈ పరిణామాలన్నీ చూస్తుంటే.. ఇదేదో కావాలని చేస్తున్న ప్రచారంలా కనిపిస్తోంది. భారత్‌ను టార్గెట్ చేస్తూ ఏదో కుట్ర పన్నుతున్నారనే అనుమానం వస్తుంది. ఖలిస్థాన్ అనుకూల ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జార్‌ను భారతీయ ఏజెంట్లు చంపారనే ఆరోపణ వ్యవహారంలో ఫారిన్ ఇంటర్‌ఫరెన్స్ కమిషన్ ముందు కెనడా ప్రధాని ట్రూడో చాలా డ్రామా చేశాడు. సమాధానాలు వెతుక్కుంటూ.. తడబడుతూ.. మధ్య మధ్యలో చాలా గ్యాప్‌లు ఇచ్చిన ట్రూడో మాటతీరు చూస్తే, భారత్‌ను నిందించడానికి కష్టపడి కథలు అల్లినట్లు స్పష్టంగా అర్థమయ్యింది. అక్టోబర్ 16న, ఫారిన్ ఇంటర్‌ఫరెన్స్ కమిషన్ ముందు కెనడా ప్రజాస్వామ్యంలో విదేశీ జోక్యం గురించి కెనడా ప్రధాని ట్రూడో దాదాపు 6 గంటల పాటు తన వాగ్మూలాన్ని ఇచ్చారు. ఇందులో భాగంగా.. నిజ్జర్ హత్య కేసులో భారత ఏజెన్సీ ప్రమేయానికి సంబంధించి తన వద్ద ఎలాంటి 'రుజువు చేసే సాక్ష్యం' లేదని వెల్లడించాడు. అయితే గత సంవత్సర మొదటి సారి చేసిన ఆరోపణల నాటికే తన వద్ద ఇంటెలిజెన్స్ రిపోర్ట్ ఉందని వెల్లడించిన ట్రూడో ఇప్పుడు మాట మార్చి.. భారత్‌తో కెనడా ఎలాంటి సాక్ష్యాధారాలను పంచుకోలేదని ఒప్పుకున్నాడు. కేవలం భారత్‌తో కలిసి పని చేయడానికి మాత్రమే ప్రయత్నించాననీ.. కానీ, భారత్ రుజువు కావాలని డిమాండ్ చేస్తూనే ఉందని వెల్లడించాడు. భారత్‌పై అనుమానానికి వివరణ ఇస్తూ.. "మీ భద్రతా ఏజెన్సీలోనే రుజువు ఉందనీ.. మీరే రుజువు కనిపెట్టాలని" భారత్‌తో చెప్పినట్లు ఫారిన్ ఇంటర్‌ఫరెన్స్ కమిషన్ ముందు ట్రూడో వ్యాఖ్యానించారు. "కెనడా సార్వభౌమాధికారాన్ని భారత్ ఉల్లంఘించిందనీ.. కెనడా పౌరులకు ఉండే భావ ప్రకటన స్వేచ్ఛను నేరంగా చూపుతుందని" అవహేళనగా మాట్లాడారు. నిజ్జర్ హత్యలో భారత ప్రభుత్వం సాక్ష్యాన్ని చూపించమని అడగుతుంటే? కెనడాలోని భారత వేర్పాటువాదుల భావ ప్రకటనా స్వేచ్ఛను సమర్థిస్తూ ప్రధాని ట్రూడో విచిత్ర వాదన చేశారు. అయితే, ట్రూడో వాగ్మూలాన్ని బట్టి ఒకటి స్పష్టంగా అర్థమవుతుంది. నిజ్జర్ హత్యలో భారత ఏజెన్సీల పాత్ర ఉందన్న ఆరోపణలో ఎలాంటి సాక్ష్యాలు కెనడా దగ్గర లేవని గత ఏడాదిగా భారత్ చేస్తున్న వాదనలు నిజమని తేలింది. నిజానికి, కెనడాలో ప్రజల మద్దతును కోల్పోతున్న ట్రూడో.. తన రాజకీయ ప్రయోజనాల కోసం? పదే పదే కెనడా సార్వభౌత్వం అనే పదాన్ని వాడుతూనే ఉన్నారు. అలాగే, భారత్ కెనడా ప్రభుత్వాన్ని, కెనడీయన్లను అవమాన పరిచిందటూ వ్యాఖ్యానించారు. "కెనడా సార్వభౌమాధికారంలో భారత్ జోక్యం చేసుకొని, చాలా భయంకరమైన తప్పు చేసిందనీ.. కెనడా దానికి స్పందించాల్సిన అవసరం ఉందంటూ" రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. ఇక, గతేడాది అమెరికా కూడా అమెరికాలో నివశిస్తున్న సిక్కు వేర్పాటు వాది గురుపత్వంత్ సింగ్ పన్నూన్‌ను హత్య చేయాలని భారత్ ఏజెన్సీ స్కెచ్ వేసిందని ఆరోపించింది. దీనిపై ఇప్పటికీ వాదోపవాదాలు జరుగుతూనే ఉన్నాయి. నిజానికి, కెనడా ఇంత దురుసుగా ప్రవర్తించడం వెనుక అమెరికా హస్తం ఉందనే అనుమానాలు కూడా లేకపోలేదు. ఒక విధంగా ఆలోచిస్తే.. కెనడాకు, భారత్‌కు మధ్య వివాదం రేగడానికి అమెరికానే కారణమనే వాదనలు గతంలోనే వినిపించాయి. కెనడాకు చెందిన సిక్కు వేర్పాటువాది హర్దీప్ సింగ్ నిజ్జార్ హత్య తర్వాత యునైటెడ్ స్టేట్స్‌లోని గూఢచారి సంస్థలు కెనడాకు సమాచారం అందించాయి. హత్యలో భారతదేశ ప్రమేయం ఉందని కెనడా నిర్ధారించుకుందని" పాశ్చాత్య మిత్రరాజ్యాల అధికారులు వెల్లడించినట్లు గతేడాది న్యూయార్క్ టైమ్స్ నివేదించింది. అయితే, కెనడా "అత్యంత ఖచ్చితమైన గూఢచారాన్ని" అభివృద్ధి చేసుకొని, ఆ తర్వాతే ప్రధాని ట్రూడో, భారత్‌ను దోషిని చేసి మాట్లాడాడని కెనడా అధికారులు తెలిపారు. కానీ, కెనడాలోని యునైటెడ్ స్టేట్స్ రాయబారి డేవిడ్ కోహెన్ ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో? నిజ్జర్ హత్యలో భారత్ హస్తం ఉందని ట్రూడో చేసిన బహిరంగ ఆరోపణ వెనుక "ఫైవ్ ఐస్ భాగస్వాముల మధ్య షేర్డ్ ఇంటెలిజెన్స్" ఉందని వెల్లడించారు. ఈ ఐదు దేశాల షేర్డ్ ఇంటెలిజెన్స్‌లో అమెరికా ప్రధాన హస్తంగా పనిచేస్తుంది. నిజానికి ఈ ఫైవ్ ఐస్ అలయెన్స్ అనేది ఒకటుందని బయట ప్రపంచానికి తెలియకపోవడం విశేషం. భారత్, కెనడాల మధ్య గతేడాది దౌత్యపరమైన ఉద్రిక్తతల తర్వాత మాత్రమే.. మొదటిసారిగా యునైటెడ్ స్టేట్స్ అధికారికంగా ఈ "ఫైవ్ ఐస్ భాగస్వాముల మధ్య ఉన్న షేర్డ్ ఇంటెలిజెన్స్" ఉందని ధృవీకరించింది. ఇదే నిజ్జర్ హత్యలో భారత ప్రభుత్వ ప్రమేయం గురించి కెనడా ప్రధాన మంత్రి జస్టిన్ ట్రూడోకు తెలియజేసింది. తాజా వాగ్మూలంలో కూడా ప్రధాని ట్రూడో దీన్ని అంగీకరించారు. ఫైవ్ ఐస్ ఇంటిలిజెన్స్ ఇచ్చిన సమాచారంతోనే తాను భారత్‌ను అనుమానించినట్లు వెల్లడించారు. ఇక, ఈ ఆరోపణల నేపథ్యంలో.. గతేడాది సెప్టెంబర్ నెలలో, అమెరికా విదేశాంగ కార్యదర్శి ఆంటోనీ జె. బ్లింకెన్ కెనడియన్ దర్యాప్తుకు సహకరించాలని భారతదేశానికి విజ్ఞప్తి చేశాడు. ఈ వ్యాఖ్యలు చేస్తూనే, అమెరికాకు భారతదేశానికి మధ్య ఎటువంటి దౌత్యపరమైన ఇబ్బందులూ రాకుండా ఉండటానికి కూడా తీవ్రంగా ప్రయత్నించాడు. ఎందుకంటే, అమెరికా బద్ధ శత్రువైన చైనాకు చెక్ పెట్టడానికి భారత్‌ను వాడుకోవడం అమెరికాకు అత్యవసరం. అందుకే, భారత్‌ను సన్నిహిత భాగస్వామిగా కోరుకుంటున్న అమెరికా? వెనక నుండే పావులు కదిపింది. ఇక, ఇప్పుడు ఈ డ్రామాలో యూనైటెడ్ కింగ్‌డమ్ కూడా కొత్తగా చేరింది. భారత్‌కు వ్యతిరేకంగా మాట్లాడటానికి నాకు కూడా కొన్ని డైలాగులు ఇచ్చారు అన్నట్లు తన పాత్రను పోషిస్తుంది. అక్టోబర్ 16న, యూకే 'ఫారిన్, కామన్వెల్త్ డెవలప్‌మెంట్ ఆఫీస్–ఈఅఊ'.. కెనడా, భారత్ మధ్య నడుస్తున్న దౌత్య వివాదంలో కెనడాకు మద్దతుగా ప్రకటన విడుదల చేసింది. "కెనడా చట్టపరమైన ప్రక్రియలో భారత్ సహకరించాలనీ.. ఈ దౌత్య సమస్యలో తదుపరి దశ భారత్ నుండి రావాల్సిన సహకారమేనని" పేర్కొంది. అలాగే, కెనడా న్యాయవ్యవస్థపై యూకేకి పూర్తి విశ్వాసం ఉందనీ.. కెనడా సార్వభౌమాధికారం, చట్టాన్ని గౌరవించడం చాలా అవసరం' అని వకాల్తా పుచ్చుకుంది. అయితే, ఇటీవల, కెనడా నుండి భారత్ తన హైకమిషనర్ సంజయ్ వర్మతో పాటు మరో ఐదుగురు దౌత్యవేత్తలను ఉపసంహరించుకోవడం.. భారతదేశం నుండి తాత్కాలిక హైకమిషనర్‌తో సహా ఆరుగురు కెనడా దౌత్యవేత్తలను భారత్ బహిష్కరించిన తర్వాత ఈ దౌత్యపరమైన వివాదంలో యూకే జోక్యం చేసుకుంది.

# బీఆర్ఎస్ కాళ్లలో కట్టెలు పెట్టినా ఏదీ ఆగదు

- మొదటి పేజీ తరువాయి

తగ్గకుండా నిర్మిస్తామని తెలిపారు. కులాలు, మతాలు, ప్రాంతాలు, పార్టీలు, ఎలాంటి తేడా లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడమే ప్రభుత్వ ఆశయమన్నారు. ఎలాంటి భేషజాలకు పోకుండా కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన వాటా, నిధులు అడిగి తీసుకుంటామని తెలిపారు. గత ప్రభుత్వం పేదవాడి గురించి కనీస ఆలోచన చేయలేదని, పైన పటారం, లోపల లోటారం అన్నట్లుగా వ్యవహరించిందని విమర్శించారు. గోషామహల్ నియోజకవర్గానికి చెందిన 144 మంది లబ్ధిదారులకు హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పట్టాలు అందజేశారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ.. ఎన్ని ఆర్థిక ఇబ్బందుల ఎదురైనా ప్రతిపక్షాలు కాళ్లల్లో కట్టెలు పెడుతూ అభివృద్ధి సంక్షేమాన్ని అడ్డుకోవాలని ప్రయత్నించినా ఏదీ ఆగదన్నారు. పేదవాడి కన్నీరు తుడవడమే ఈ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టంచేశారు. ప్రతిపక్షాల కాకి గోల వల్ల తమ ప్రభుత్వానికి వచ్చే నష్టమేమీ లేదన్నారు. మూసీ పరివాహక ప్రాంత ప్రజలకు ఇండ్లు, ఉద్యోగం, ఉపాధి, కల్పిస్తే బీఆర్ఎస్ ఓర్చుకోలేకపోతోందని ఫైర్అయ్యారు.

**నిర్మాణాత్మక సలహాలివ్వండి: పొన్నం**

ప్రభుత్వం ఏ కార్యక్రమం చేసిన ఇబ్బంది పెట్టే కుట్ర జరుగుతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బాధ్యత గల ప్రతిపక్షం అయితే ప్రభుత్వానికి నిర్మాణాత్మక సలహాలు ఇవ్వాలని సూచించారు.

మూసీ పునరుజ్జీవంపై అనేక అభాండాలు వేస్తున్నారు.. అక్కడున్న పేదవారిని అక్కడే వదిలేస్తారా అని ప్రశ్నించారు. గత ప్రభుత్వం 7 లక్షల కోట్ల అప్పు చేసి 40 వేల కోట్ల బిల్లులు పెండింగ్ బకాయిలు ఉన్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీకి పరిపాలన ఎలా చేయాలో ప్రతిపక్షాలకు ఎలా గౌరవం ఇవ్వాలో తెలుసునని పొన్నం తెలిపారు.

# ఓడిపోయాక బీఆర్ఎస్ వాళ్లు వేరే దేశానికి వెళ్లి బ్రతుకుతారని భావించా

- మొదటి పేజీ తరువాయి

అన్నారు. "కేటీఆర్, హరీశ్ రావుకు ఏం పుట్టింది... మీకు రాజకీయాలు చేయడం తెలుసా?" అని కోమటిరెడ్డి ప్రశ్నించారు. నల్గొండలో అనారోగ్యం బారినపడిన వారు చాలామంది ఉన్నారని, ఎన్నో వ్యాధులతో ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు ఫ్లోరైడ్, మరోవైపు కోటిన్నర మంది వాడిన నీరు నల్గొండలో పారుతోందన్నారు. మురుగు శుద్ధి కేంద్రాలతో సమస్య పూర్తిగా పరిష్కారం కాదన్నారు. నగరానికి స్వచ్ఛమైన నీరు అందించాలని వ్యాఖ్యానించారు. ఫ్లోరైడ్‌కు శాశ్వత పరిష్కారం ఎస్ఎల్‌బీసీయే అన్నారు. ఎస్ఎల్‌బీసీ, మూసీ జల శుద్ధీకరణ అంశాల్లో సీఎం రేవంత్ రెడ్డిని ఆయన అభినందించారు.

కేసీఆర్ కొడుకు అంటే అందరూ గుర్తు పడతారని, కానీ కేటీఆర్ అంటే ఆయనను ఎవరూ గుర్తు పట్టరని ఎద్దేవా చేశారు. అధికారం కోల్పోయినప్పటికీ కేటీఆర్‌కు అహం తగ్గలేదని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో అన్ని దేశాలు తిరిగి పెద్ద ఎత్తున డబ్బులు సంపాదించారన్నారు. నల్గొండ జిల్లాకు చెందిన మంత్రులు కేటీఆర్ రెచ్చగొడితే రెచ్చిపోరని, తమకు స్వతహాగా పౌరుషం ఉందన్నారు.

# గ్రూప్-1 పరీక్షలు జరుగుతాయి...

- మొదటి పేజీ తరువాయి

పరీక్షలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ఎవరైనా ఇబ్బందులకు గురి చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. కోర్టు ఆదేశాల ప్రకారం పరీక్షలు నిర్వహిస్తామని, కానీ నిరసన పేరుతో రోడ్లపైకి వచ్చి ప్రజలను ఇబ్బంది పెడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. శాంతిభద్రతలను రక్షించాలనే నిన్న గ్రూప్ -1 అభ్యర్థుల ఆందోళనను అరికట్టామన్నారు. ముత్యాలమ్మ దేవాలయం ఘటనపై విచారణ జరుగుతోంది సికింద్రాబాద్ ముత్యాలమ్మ దేవాలయం ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందన్నారు. నిందితులను కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కేసు విచారణ సాగుతోందని, అందరూ సంయమనం పాటించాలని కోరారు. సికింద్రాబాద్ ఘటనపై ఆందోళనలు సరికాదన్నారు. అక్టోబర్ 21 నుంచి 31వ తేదీ వరకు పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీసు సిబ్బందికి నివాళులు అర్పిస్తామన్నారు.

# ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు నివాసంపై డ్రోన్ దాడి

- మొదటి పేజీ తరువాయి

నెతన్యాహు, అతడి భార్య ఇంట్లో లేరని ప్రధాని ప్రతినిధి ఒకరు ధృవీకరించారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం లేదని తెలిపారు. కాగా లెబనాన్, ఇరాన్ మద్దతు ఉన్న హిజ్బుల్లా మిలిటెంట్ సంస్థ టార్గెట్‌గా ఇజ్రాయెల్ దాడులను తీవ్రతరం చేసిన నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకుంది.

# తక్షణమే డీజీపీని తొలగించండి

- మొదటి పేజీ తరువాయి

రాష్ట్ర ప్రభుత్వాన్ని ఈసీ ఆదేశించింది. అనురాగ్ గుప్తా స్థానంలో సీనియర్ మోస్ట్ డీజీపీ స్థాయి అధికారిని అపాయింట్ చేయాలని స్టేట్ గవర్నమెంట్‌కు ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు 2024, అక్టోబర్ 19న ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసింది. కాగా, జారండ్‌లోని మొత్తం 81 అసెంబ్లీ స్థానాలకు ఈ సారి రెండు దశల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. మొదటి దశ పోలింగ్ 2024, నవంబర్ 13న, సెకండ్ ఫేజ్ ఎలక్షన్స్ 2024, నవంబర్ 13వ తేదీన ఈసీ నిర్వహించనుంది. 2024, నవంబర్ 23వ తేదీన కౌంటింగ్, ఫలితాలు విడుదల కానున్నాయి.

**జార ండ్ అసెంబ్లీ ఎన్నికల పూర్తి షెడ్యూల్:**

మొత్తం 81 అసెంబ్లీ సీట్లు (జనరల్ 44, ఎస్సీ 28, ఎస్టీ 9)

మొత్తం ఓటర్లు 2.6 కోట్లు

1.29 కోట్లు మహిళా ఓటర్లు

1.31 కోట్లు పురుష ఓటర్లు

66.84 లక్షల మంది యంగ్ ఓటర్లు

**ఫస్ట్ ఫేజ్ ఎన్నికల షెడ్యూల్:**

ఎలక్షన్ గెజిట్ నోటిఫికేషన్: 18/10/2024

నామినేషన్ల దాఖలకు చివరి తేదీ: 25/10/ 2024

నామినేషన్ల పరిశీలన: 28/10/ 2024

నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ: 30/10/ 2024

పోలింగ్ జరుగు తేదీ: 13/11/ 2024

కౌంటింగ్ తేదీ: 23/11/ 2024

**సెకండ్ ఫేజ్ ఎన్నికల షెడ్యూల్:**

ఎలక్షన్ గెజిట్ నోటిఫికేషన్: 22/10/2024

నామినేషన్ల దాఖలకు చివరి తేదీ: 29/10/ 2024

నామినేషన్ల పరిశీలన: 30/10/ 2024

నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ: 1/11/ 2024

పోలింగ్ జరుగు తేదీ: 20/11/ 2024

కౌంటింగ్ తేదీ: 23/11/ 2024

# వైసీపీ మాజీ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణపై ఈడీ దాడులు

**పెన్ పవర్ డెస్క్:** విశాఖలో వైసీపీ నేత, మాజీ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ నివాసం, కార్యాలయాల్లో ఈడీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. విశాఖలో ఉన్న లాసన్స్ బే కాలనీలోని ఆయన ఇల్లు, కార్యాలయంతో పాటు... మధురవాడలోని ఎంవీవీ సిటీ కార్యాలయంలో కూడా తనిఖీలు జరుగుతున్నాయి. ఆయన ఆడిటర్ జీవీ ఇంట్లో కూడా సోదాలు నిర్వహిస్తున్నారు. మధురవాడలో భూమి కొనుగోళ్లకు సంబంధించి తనిఖీలు చేస్తున్నట్టు తెలుస్తోంది. అయితే, ఎంవీవీ ప్రస్తుతం ఇంట్లో లేరని ఈడీ అధికారులు చెపుతున్నారు. ఎంవీవీ తెలుగులో పలు చిత్రాలను కూడా నిర్మించారు.

# కేటీఆర్,హరీశ్ అక్రమాలు తేలుస్తాం

- మొదటి పేజీ తరువాయి

సామరస్యానికి హైదరాబాద్ ప్రతీక అని రాజీవ్ అన్నారని సీఎం రేవంత్ తెలిపారు. పేదలను అభివృద్ధి చేసేందుకు మాజీ మంత్రి గీతారెడ్డి కృషి చేశారన్నారు. రాజీవ్ గాంధీ స్ఫూర్తిని కొనసాగించడం అభినందించాల్సిన విషయంటూ.... తెలంగాణలో వారిస్ఫూర్తిని కొనసాగిస్తామన్నారు.

కేసీఆర్, కేటీఆర్ అక్రమాలను నిగ్గు తేలుస్తాం

ఎస్సీ, ఎస్టీలకు భూములు పంచిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. వేలాది కోట్ల రూపాయిలను దేశం కోసం నెహ్రూ ఖర్చుబెట్టారంటూ.... దేశాన్ని సమగ్రంగా ఉంచేందుకు ఇందిరా గాంధీ ప్రాణాలు అర్పించారన్నారు. కాంగ్రెస్ పాలనలోనే పేదలకు మేలు జరుగుతుందంటూ.. ఆస్తులు త్యాగం చేసిన గాంధీ కుటుంబం.... దేశాన్ని ఎంతో అభివృద్ధి చేసిందన్నారు. నియంత పాలనను గద్దె దింపడం కోసం మాసీ మంత్రి గీతారెడ్డి ఎంతో కృషి చేశారన్నారు. కేసీఆర్, కేటీఆర్ అక్రమాలను నిగ్గు తేలుస్తామని సీఎం రేవంత్ అన్నారు.

**అధికారం పోయినా... అహంకారం తగ్గలేదు..**

ప్రభుత్వ భూములను కబ్జా చేసిన వారిపై హైడ్రా అంకుశం లాగా పని చేస్తుందన్నారు. ఆక్రమణదారులు హైడ్రాను చూసి భయపడుతున్నారన్నారు. కొందరు హైదరాబాద్ ప్రతిష్టను దెబ్బతీసేలా ప్రయత్నిస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అలాంటి వారి భరతం పడుతుందని తెలిపారు. బీఆర్ ఎస్ దాచిపెట్టిన డబుల్ ఇండ్లను పేదలకు పంచే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. మూసీలో ఉన్నవారికి ఇంటితో పాటు రూ. 2 లక్షలు రుణం ఇస్తున్నామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పోయినా.. ఆపార్టీ నేతలకు ఇంకా అహంకారం తగ్గలేదన్నారు.

**నాళాలను ఆక్రమించి ఫామ్ హౌస్ లు కట్టారు**

పేదలు ఎవరైనా ఫామ్ హౌస్‌లు కట్టుకోగలరా అని ప్రశ్నించారు. హైడ్రా అనగానే కేసీఆర్, కేటీఆర్, ఈటల బయటకు వచ్చారన్నారు. ఫామ్ హౌస్ లకు బుల్డోజర్లు వస్తాయని కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావు నాటకాలు ఆడుతున్నారన్నారు. ఫిరంగి నాళాలను ఆక్రమించి కేటీఆర్ ఫాంహౌస్ కట్టారని సీఎం రేవంత్ అన్నారు. నా ఇంటి ముందుకు వచ్చి చేతులు కట్టుకున్న రోజులు హరీష్ రావు మర్చిపోయారా అని ప్రశ్నించారు. వాట్సప్ యూనివర్శిటీలతో ఆర్థిక ప్రగతిని దెబ్బతీసే కుట్ర జరుగుతుందన్నారు.

# గుంటూరు ప్రత్యేక కోర్టులో నకిలీ నిందితుడు... గుర్తించిన న్యాయమూర్తి

**2020లో నందిగం సురేశ్ సోదరుని నివాసంపై దాడి**

**ఈ కేసులో నిందితుడిగా ఉన్న వెంకటేశ్వరరావు**

**వెంకటేశ్వరరావు స్థానంలో కోర్టుకు హాజరైన సునీల్**

**వెంటనే గుర్తించిన న్యాయమూర్తి శరత్ బాబు**




**హైదరాబాద్ పెన్ పవర్:** అసలు నిందితుడి స్థానంలో నకిలీ నిందితుడు కోర్టుకు హాజరైన ఘటన గుంటూరులో చోటుచేసుకుంది. న్యాయ వ్యవస్థనే ఏమార్చే ఈ ప్రయత్నం నివ్వెరపరుస్తోంది. గుంటూరు ప్రత్యేక కోర్టును మోసం చేసేందుకు ఓ వ్యక్తి ప్రయత్నించగా, న్యాయమూర్తి ఆ వ్యక్తిని గుర్తించారు. ఈ కేసు వైసీపీ మాజీ ఎంపీ నందిగం సురేశ్ సోదరుడికి సంబంధించినది కావడం గమనార్హం. అసలేం జరిగిందంటే... 2020లో నందిగం సురేశ్ సోదరుని నివాసంపై దాడి కేసులో గుంటూరు స్పెషల్ కోర్టు విచారణ జరుపుతోంది. ఈ కేసులో వెంకటేశ్వరరావు అనే వ్యక్తి నిందితుడిగా ఉండగా, అతడి స్థానంలో సునీల్ అనే మరో వ్యక్తి విచారణకు హాజరయ్యాడు. అయితే, న్యాయమూర్తి శరత్ బాబు ఆ నకిలీ నిందితుడ్ని వెంటనే గుర్తించడంతో, పోలీసులు అప్రమత్తమయ్యారు. దీనికి సంబంధించి మరింత సమాచారం తెలియాల్సి ఉంది.

# తిరుమలలో భక్తుల రద్దీ సాధారణం... 3 గంటల్లో స్పెషల్ ఎంట్రీ దర్శనం

**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రం, కలియుగ వైకుంఠం తిరుమలలో భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. వైకుంఠం క్యూ కాంప్లెక్స్ లో కేవలం 8 కంపార్ట్ మెంట్లలో భక్తులు ఉన్నారు. సర్వదర్శనం టోకెన్లు లేని భక్తులకు 8 గంటల్లోనే శ్రీవారి దర్శనం పూర్తవుతోంది. ఇక, రూ.300 టికెట్లు కలిగిన వారికి ప్రత్యేక ప్రవేశ దర్శనానికి మూడు గంటల సమయం పడుతోంది. శుక్రవారం నాడు తిరుమల వెంకన్నను 61,576 మంది భక్తులు దర్శించుకున్నారు. నిన్న ఒక్కరోజే స్వామివారికి హుండీ ద్వారా రూ.3.54 కోట్ల ఆదాయం లభించింది.

# స్కిల్ యూనివర్శిటీ వడివడి అడుగులు

**హైదరాబాద్, అక్టోబరు 19, పెన్ పవర్:** యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ.. ఈ యూనివర్సిటీకి పునాదులు పడ్డాయి. అయితే ఈ పునాదులు మరింత బలంగా ఉండేందుకు దిగ్గజ కంపెనీలు తమ వంతు సాయం చేస్తున్నాయి. గౌతమ్ అదానీ ఏకంగా 100 కోట్ల భారీ విరాళాన్ని ఇచ్చారు.సీఎం రేవంత్ రెడ్డి బ్రెయిన్ చైల్డ్ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ. ఇప్పుడీ యూనివర్సిటీ నిర్మాణానికి మరింత ఆర్థిక సాయం అందింది. ప్రముఖ ఇండస్ట్రియలిస్ట్, అదానీ గ్రూప్ చైర్మన్ గౌతమ్ అదానీ ఏకంగా వంద కోట్ల విరాళాన్ని ప్రకటించారు ఈ స్కిల్ యూనివర్సిటీకి. సీఎం రేవంత్ రెడ్డిని కలిసి స్వయంగా చెక్ అందించారు గౌతమ్ అదానీ.యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలన్న ఆలోచన నుంచి పుట్టుకొచ్చిన ఆలోచన. ఇది పోటీ ప్రపంచం.. సత్తా ఉన్నవారే నెగ్గుకురాగలరు.. గెలవగలరు.. నిలవగలరు. ప్రస్తుతం చాలా మంది స్టూడెంట్స్ కాలేజీ నుంచి బయటికి వస్తున్నారు.. కానీ వారికి సరైన స్కిల్స్ లేకపోవడంతో మళ్లీ కోచింగ్ సెంటర్ల చుట్టూ తిరగాల్సి వస్తుంది. అందుకే ప్రస్తుతం మార్కెట్‌కు అవసరమైన స్కిల్స్ ఏంటో వాటిపై మాత్రమే ట్రైనింగ్ ఇచ్చి జాబ్స్ సాధించే సత్తాను పెంచేందుకు సీఎం రేవంత్ రెడ్డి స్కిల్ యూనివర్సిటీని తెరపైకి తీసుకొచ్చారు.ఇప్పటికే ఈ యూనివర్సిటీ ఏర్పాటుకు రంగారెడ్డి జిల్లా ముచ్చర్ల వద్ద 57 ఎకరాల భూమిని కేటాయించారు. ఈ యూనివర్సిటీ చైర్మన్‌గా ఆనంద్ మహీంద్రా, కో చైర్మన్‌గా శ్రీనివాస సి రాజు ఉన్నారు. ఇప్పటికే ఆరు కోర్సులను కూడా డిజైన్ చేశారు. నాలుగు కోర్సుల అడ్మిషన్స్‌కు సంబంధించి తొలి నోటిఫికేషన్ కూడా రిలీజ్ చేశారు. వేరహౌస్ ఎగ్జిక్యూటివ్, కీ కన్‌జైనర్, ఫినిషింగ్ స్కిల్స్ ఇన్ నర్సింగ్ ఎక్సలెన్స్, ఫార్మా అసోసియేట్ కోర్సులకు అడ్మిషన్స్ ప్రారంభమ్యాయి. ఈ నెల 29 వరకు అప్లికేషన్స్ తీసుకోనున్నారు. అంతేకాదు నవంబర్ 4 నుంచి కోర్సులు ప్రారంభం కానున్నాయి.హైదరాబాద్‌లోని ఇంజినీరింగ్




స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా, నేషనల్ కాడమిా ఆఫ్ కన్‌స్ట్రక్షన్ క్యాంపస్‌లో టెంపరరీగా క్లాస్‌లు నిర్వహించనున్నారు. మొత్తం 140 కంపెనీలు ఈ స్కిల్ యూనివర్సిటీలో ఇంప్లీడ్ అవుతున్నాయి. ఈ-కామర్స్, లాజిస్టిక్స్ రిటైల్‌లో సర్టిఫికేట్, డిప్లొమా కోర్సులను స్టార్ట్ చేయనున్నారు. వీటిల్లో ట్రైనింగ్ ఇచ్చేందుకు ాఃఎ, న్యాక్, డాక్టర్ రెడ్డీస్, ౦ఎ౦ఉ౦, అదానీ, సీఐఐ లాంటి సంస్థలు రెడీ అవుతున్నాయిపబ్లిక్, ప్రైవేట్ సంస్థల భాగస్వామ్యంతో ఈ స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటవుతోంది. ఇది ఇండిపెండెంట్‌గా పనిచేయనుంది. మూడు నుంచి నాలుగేళ్ల డిగ్రీ కోర్సులతో పాటు 3 నుంచి 4 నెలల వ్యవధి నుంచి ఏడాది పాటు డిప్లమా కోర్సులు కూడా ఉంటాయి ఇందులో ఫస్ట్ ఇయర్‌లో 2 వేల మందికి ట్రైనింగ్ ఇచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నారు.నిజానికి ఈ యూనివర్సిటీ ఏర్పాటు అటు యువతకు.. ఇటు ఇండస్ట్రీస్‌కు విన్ విన్ సిట్యూవేషన్ లాంటిది. ఎందుకంటే ఇండస్ట్రీల అవసరాలకు అనుగుణంగా వారు ట్రైనింగ్ అండ్ సెలబస్‌ను డిజైన్ చేసుకోవచ్చు. డిమాండ్ ఉన్న రంగాలపైనే ఫస్ట్ ఫోకస్ చేస్తున్నారు. ఇలా పెద్ద పెద్ద రంగాలకు చెందిన వారి ఆర్థిక సాయంతో పాటు తోడ్పాటు ఉండటంతో ముందు ముందు మంచి ఫలితాలు రావడం కాయంగా కనిపిస్తోంది.

# నేతల మధ్య నలిగిపోతున్న అధికారులు

**మెదక్, అక్టోబరు 19, పెన్ పవర్:** జాతీయ, ప్రాంతీయ పార్టీల వైరం జోరందుకుంది. కుస్తీలు, కుమ్మలాటలు జోరు నడుస్తోందట. బీఆర్ఎస్ ఎమ్మెల్యే, బీజేపీ ఎంపీ, కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్‌ల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితి నెలకొందట. నేతల మాటెలా ఉన్నా.. వీరు మధ్య తాము నలిగిపోతున్నాని అధికారులు వాపోతున్నారట.దుబ్బాక రాజకీయం రోజురోజుకూ రసవత్తరంగా మారుతోందట. అక్కడ ఏ పార్టీ ప్రోగ్రాం జరిగినా ఏదో గొడవ జరగడం.. తద్వారా వార్తల్లోకి ఎక్కడం పరిపాటిగా మారింది. గొడవలు ఎందుకులే మన పని మనం చేసుకుందాం అనే లీడర్లు కనిపించటం లేదట. నువ్వేంత అంటే నువ్వేంత అనే వారే.. పుష్కలంగా ఉన్నారనే టాక్ నడుస్తోంది. దుబ్బాకలో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితి నెలకొందట. మూడు పార్టీల నేతలకు క్షణం కూడా పడడం లేదని.. దీంతో ఎవరికి వారే ప్రోగ్రామ్స్ డిసైడ్ చేసుకోవటంతో.. ఏదో రకంగా వాగ్వాదం జరుగుతూనే ఉందట. ఎప్పుడు ఏ నేత.. ఎలాంటి కార్యక్రమం పెట్టుకుంటాడో తెలియక అధికారులు విలవిల్లాడుతున్నట్టు టాక్ నడుస్తోంది.నియోజకవర్గ పరిధిలో ఏ పార్టీకి చెందిన ప్రోగ్రామ్.. ఎప్పుడు.. ఎక్కడ జరుగుతుందోనన పోలీసులు వణికిపోతున్నారట. ఎందుకంటే.. ఏ గొడవ జరిగినా.. తమ మెడకే చిక్కుకుంటుందనే భావనలో ఖాకీలు ఉన్నారట. టెన్షన్ పుట్టించే అధికారులే.. టెన్షన్ పడుతున్నారంటే అక్కడ పరిస్థితి ఎలా ఉందో ఊహించుకోవచ్చు. రోజురోజుకీ ఈ గొడవలు పెరుగుతున్నాయే తప్ప. తగ్గటం లేదని పోలీసుల వాపోతున్నారట. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక.. ప్రోటోకాల్ వివాదం తీవ్రస్థాయిలోకి వెళ్లిందనే గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇటీవల ఇన్‌ఛార్జ్ మంత్రి కొండా సురేఖ.. ఓ కార్యక్రమానికి వస్తే కూడా అక్కడ ప్రోటోకాల్ రగడ జరిగిందట. నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ చెరుకు శ్రీనివాసరెడ్డి సభావేదిక పైకి ఎక్కగానే.. బీఆర్ఎస్ నేతలు పెద్ద ఎత్తున్న గొడవకు దిగారట. మరోవైపు.. బీజేపీ నేతలు కూడా పెద్ద ఎత్తున నినాదాలు చేయడంతో మంత్రి సురేఖ.. ప్రోగ్రాం మధ్యలో నుంచే వెళ్లిపోవాల్సిన నెలకొందట.మరోవైపు.. బీఆర్ఎస్ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, బీజేపీ ఎంపీ రఘునందన్ రావు ఇద్దరికి ఒకరంటే ఒకరికి అసలు పడదట. వీరికి తోడు నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి కూడా వీరితో ఉప్పునిప్పులాగే ఉంటున్నారట. అందుకే ఈ నియోజకవర్గ పరిధిలో.. ఈ మూడు పార్టీల కార్యకర్తలు కూడా వారి వారి నేతల తీరుగానే వ్యవహరిస్తోందనే టాక్ నడుస్తోంది. అందుకే ఇక్కడ ఉన్న మూడు పార్టీల మధ్య ఎప్పుడూ ఏదో గొడవ జరుగుతూనే ఉండటం.. ఖాకీలను కలవరపాటుకు గురి చేస్తోందట.మొన్నటికి మొన్న.. దుబ్బాకలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి పర్యటనను అడ్డుకునేందుకు కాంగ్రెస్ నాయకులు అత్యుత్సాహం చూపించారట. దీంతో బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల మధ్య వాగ్వాదం నెలకొని.. తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసిందని పోలీసులే చెబుతున్నారు. దుబ్బాకలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు? ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి వస్తున్న విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు.. ఎమ్మెల్యే కాన్వాయ్‌ను అడ్డుకునేందుకు ప్రయత్నించారట. దీంతో బీఆర్ఎస్ నాయకులు కూడా అక్కడకు చేరుకుని. శివాజీ చౌక్ వద్దకు వస్తుండగా కాంగ్రెస్ నాయకులు వ్యతిరేకంగా నినాదాలు చేశారట. ఈ క్రమంలో హస్తం శ్రేణులు కోడిగుడ్లు విసిరేందుకు ప్రయత్నించారట. దీంతో పోలీసుల జోక్యం చేసుకోవటంతో ఇరు పార్టీల నేతలూ అక్కడ నుంచి పంపించేయటంతో వివాదం సద్దుమణిగింది.అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ.. ప్రతిపక్షంలో ఉన్నట్లుగా వ్యవహరించటం హాస్యాస్పదంగా మారిందని ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి ఎద్దేవా చేశారట. ప్రధాన ప్రతిపక్షంలో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అధికారంలో ఉన్న కాంగ్రెస్ నాయకులు అడ్డుకోవడం విడ్డూరంగా ఉందంటూనే.. ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు తమవంతుగా పోరాడుతున్నానని ప్రభాకర్‌రెడ్డి అన్నారట. అంతే కాదు.. ఒక అడుగు ముందుకు వేసి.. తన కార్యక్రమాలను కాంగ్రెస్ నాయకులు అడ్డుకునే ప్రయత్నాలు చేయడం సిగ్గు చేటు అంటూ పెద్ద స్టేట్‌మెంట్ ఇవ్వటంతో వివాదం కాస్తా ముదిరింది. కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరును ప్రజలు గమనిస్తున్నారని.. త్వరలోనే తగిన గుణపాఠం చెబుతారని కూడా ఎమ్మెల్యే వ్యాఖ్యానించటంతో వివాదం మరింత ముదిరిందని సామాన్య ప్రజలతో పాటు ఖాకీలూ చెబుతున్నారట.ఒకప్పుడు దుబ్బాక నియోజకవర్గం అంటే కొద్ది మందికే తెలిసేది. రామలింగారెడ్డి మరణంతో వచ్చిన ఉపఎన్నికలతో దుబ్బాక.. రాష్ట్రవ్యాప్తంగా హాట్ నియోజకవర్గంగా మారిందట. ఉపఎన్నికల సమయంలో మొదలైన అగ్గి.. ఇప్పటి వరకు చల్లారడం లేదట. అప్పుడు బీఆర్ఎస్ వర్సెస్ బీజేపీగా ఉంటే.. ఇప్పుడు బీఆర్ఎస్ వర్సెస్ బీజేపీ అండ్ కాంగ్రెస్ గా మారిందట. నియోజకవర్గంలో తాజా పరిస్థితులపై నేతల మాటెలా ఉన్నా.. తాము నలిగిపోతున్నామని పోలీసులు వాపోతున్నారట.

# కరీంనగర్ లో ఎన్నికల సందడి




**కరీంనగర్, అక్టోబరు 19, పెన్ పవర్:** తెలంగాణలో మరో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నిక రాబోతుంది. కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎలక్షన్‌కు త్వరలోనే నోటిఫికేషన్ రాబోతుంది. అయితే ఇప్పటికే పార్టీలు, పలువురు ఆశావహులు ప్రచారంలో బిజీగా ఉన్నారు. బీఆర్ఎస్ మాత్రం కరీంనగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ సీటులో పోటీపై డైలమాలో ఉన్నట్లు తెలుస్తోంది.లోక్‌సభ ఎన్నికల్లో ఓటమి..వరంగల్ గ్రాడ్యుయేట్ బైపోల్‌లో ఓటమి తర్వాత పరిస్థితుల నేపథ్యంలో పోటీ చేయాలా వద్దా అని ఆలోచిస్తున్నట్లు టాక్. పోటీ చేస్తే ఎలా ఉంటుంది.? గెలుపు అవకాశాలు ఉన్నాయా.? ఓడితే పార్టీపై ఎలాంటి ప్రభావం ఉంటుందనే దానిపై పక్కాగా సర్వేలు చేస్తోందట.ఎమ్మెల్సీ బరిలో నిలవకపోతేనే బెటరనే భావనలో గులాబీ పెద్దలు ఉన్నట్లు టాక్. ఆశావహులు మాత్రం పోటీ చేస్తేనే సత్తా చాటుకోవచ్చని..మొదటి నుంచి కారు పార్టీకి కలిసి వచ్చిన కరీంనగర్ స్థానంలో మళ్లీ పాగా వేయడం ద్వారా పూర్వవైభవం తెచ్చుకోవచ్చని పార్టీ పెద్దలను కోరుతున్నారట. ఎవరెన్ని చెప్పినా గులాబీబాస్ కేసీఆర్ మదిలో ఏం ఉందన్నది మాత్రం అంతుచిక్కడం లేదంటున్నారు.అధికార కాంగ్రెస్ పార్టీతో పాటు, బీజేపీ బలమైన అభ్యర్థులను బరిలో దించేందుకు రెడీ అవుతున్నాయి. గతంలో ఈ ఎమ్మెల్సీ స్థానంలో బీఆర్ఎస్ అభ్యర్థులు వరుసపెట్టి గెలిచారు. నారదాసు లక్ష్మణ్, స్వామిగౌడ్..ఇలా వరుసగా బీఆర్ఎస్ అభ్యర్థులే గెలుస్తూ వచ్చారు. అయితే తెలంగాణ ఆవిర్భావం తర్వాత జరిగిన ఎన్నికల్లో మాత్రం కారు పార్టీ అధికారికంగా అభ్యర్థిని బరిలో దింపలేదు. స్వతంత్ర అభ్యర్థి, ఉద్యోగ సంఘం నేత చంద్రశేఖర్‌గౌడ్‌కు మద్దతు తెలిపింది.ఆ ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి జీవన్‌రెడ్డి గెలిచారు. అలా బీఆర్ఎస్ కంచుకోటను కైవసం చేసుకున్న కాంగ్రెస్.. ఈసారి ఎలాగైన సిట్టింగ్ స్థానాన్ని తిరిగి దక్కించుకోవాలని పావులు కదుపుతోంది. ఇక కేంద్రమంత్రి సంజయ్‌తో పాటు ముగ్గురు ఎంపీలు రఘునందన్‌రావు, అరవింద్, నగేష్‌లతో పాటు ఏడుగురు ఎమ్మెల్యేలు ఉన్న పట్టభద్రుల నియోజకవర్గాన్ని ఎలాగైనా గెలిచి తీరాలని బీజేపీ వ్యూహ రచన చేస్తోంది.అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం కోల్పోయిన బీఆర్ఎస్.. పార్లమెంట్ ఎన్నికల్లో బోణీనే కొట్టలేదు. ఇక వరంగల్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గట్టి పోటీ ఇచ్చినా గెలువ లేకపోయింది. దీంతో కరీంనగర్ గ్రాడ్యుయేట్ ఎన్నిక బీఆర్ఎస్‌కు సవాల్‌గా మారింది. దీని పరిధిలోనే మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావుల నియోజకర్గాలు కూడా ఉన్నాయి.ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసి గెలిస్తే పార్టీ బలోపేతానికి దోహద పడుతుందని కొందరు నేతలు అంటున్నారు. కానీ మరోసారి ఓటమి పాలైతే పార్టీ జనాల్లో పలుచనపడే అవకాశం ఉందన్న చర్చ ఉంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో సాహసం చేయడం ఎందుకనేది అధినేత ఆలోచనగా తెలుస్తుంది.పోటీ విషయంలో అధిష్టానం డైలమాలో ఉన్నప్పటికీ ..కరీంనగర్ మాజీ మేయర్, రవీందర్ సింగ్ మాత్రం పోటీకి రెడీ అయిపోతున్నారు. కేసీఆర్ గ్రీన్ సిగ్నల్ ఇస్తే రంగంలోకి దిగాలని ఆసక్తిరేపుతోంది. మరికొందరు తటస్థులు , డాక్టర్లు, టీచర్లు కూడా బీఆర్ఎస్ టిక్కెట్ ప్రయత్నం చేస్తున్నారు.అయితే కేసీఆర్‌కు సన్నిహితుడిగా ఉండే రవీందర్‌సింగ్ పోటీకి సిద్ధం అవుతుండటం కరీంనగర్ రాజకీయాన్ని కాకపుట్టిస్తోంది. కేసీఆర్ నో అంటే..రవీందర్ సింగ్ ఏం చేస్తారన్నది కూడా చర్చనీయాంశంగా మారింది. ఇంతకు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ బరిలో నిలుస్తుందా.? తప్పుకుంటుందా.? అనేది మాత్రం నోటిఫికేషన్ వస్తేనే క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.

# స్కానింగ్ సెంటర్ లో దారుణాలు

**నిజామాబాద్, అక్టోబరు 19, పెన్ పవర్:**
కామారెడ్డి జిల్లాలో స్కానింగ్‌లకు సంబంధించిన అంశాలు తీవ్ర వివాదాస్పదంగా మారుతున్నాయి. గతంలో దొంగ సర్టిఫికేట్లతో ఆస్పత్రులు నడుపుతున్నట్లు.. వాటిలో లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లు గుర్తించిన పోలీసులు, వైద్యశాఖ అధికారులు.. ఇప్పుడు మరో కొత్త రకం దారుణాలను వెలుగులోకి తెచ్చారు. కామారెడ్డి జిల్లాలోని రాజంపేట్ పరిధిలో మొబైల్ వైద్య పరీక్షల ముసుగులో లింగ నిర్ధారణ టెస్టులు చేస్తున్న ముఠా ఆట కట్టించారు.పోర్టబుల్ స్కానింగ్ మిషన్ ద్వారా ఇళ్ల దగ్గరే.. లింగ నిర్ధారణ పరీక్షలు.. అబార్షన్‌లు చేస్తున్నట్లు గుర్తించి రవీందర్ అనే వ్యక్తిని ఇటీవల పోలీసులు అరెస్టు చేశారు. అతని విచారణ తర్వాత తాజాగా.. మరో ఐదుగుర్ని అదుపులోకి తీసుకున్నారు. అయితే.. వేర్వేరుగా దర్యాప్తు చేసిన పోలీసులు, వైద్యాధికారులు.. నిందితులు చెప్పిన వాస్తవాలతో షాక్ అయ్యారు. మూడు ప్రైవేట్ ఆస్పత్రుల్లో 35కు పైగా అబార్షన్లు చేసినట్లు తేల్చారు. ఈ ముఠా.. లింగ నిర్ధారణకు 15 వేలు.. అబార్షన్‌కు 70 వేలు వసూలు చేస్తున్నట్లు గుర్తించారు. ప్రధానంగా.. కామారెడ్డి జిల్లాలోని రాజంపేట్ పీహెచ్‌సీ కేంద్రంగానే లింగ నిర్ధారణ టెస్టులు జరిగినట్లు? కొందరు వైద్య శాఖ సిబ్బంది సహకరించినట్లు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.పోలీసు ఎంక్వైరీ తర్వాతే ఈ వ్యవహారం తమ దృష్టికి వచ్చిందన్నారు రాజంపేట్ పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ విజయమహాలక్ష్మి. దీనికి సంబంధించి గతంలో ఓ సారి డీఎంహెచ్‌వో హెచ్చరించడడంతో అప్పటినుంచి అప్రమత్తంగానే ఉన్నామని చెప్పారు. సబ్ సెంటర్ల నుంచి అబార్షన్ లిస్టులు తీసుకున్నామని.. కానీ.. వాటిలో ఇలాంటి కోణాలు లేవని.. సాధారణంగా జరిగిన అబార్షన్‌లే రెండు, మూడు గుర్తించామని తెలిపారు. అయితే.. ప్రస్తుతం నిందితులు వాడిన పోర్టబుల్ స్కానింగ్ మిషన్ కావడంతో ఎక్కడెక్కడ టెస్టులు చేశారనేది ఇంకా తేలాల్సి ఉందన్నారు రాజంపేట్ పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్. అటు.. నిందితులు వాడిన పోర్టబుల్ సోనోగ్రాఫ్ స్కానింగ్ మిషన్‌కు లైసెన్స్ ఉన్నట్లు చెప్తున్నప్పటికీ.. దానికి సంబంధించిన ఆధారాలను వెరిఫై చేయాల్సి ఉందన్నారు పోలీసులు.

## బిగ్ ఆపరేషన్ లో హైడ్రా

**హైదరాబాద్, అక్టోబరు 19, పెన్ పవర్:** చెరువులు, ప్రభుత్వం స్థలాలు ఆక్రమించి చేపట్టే నిర్మాణాలతో హైదరాబాద్ ఎంతలా ఇబ్బంది పడుతుందో.. ఫుట్‌పాత్‌లు లేక అంతకంటే ఎక్కువ సమస్యలు ఎదుర్కొంటోంది. దీనిపై ఇప్పుడు ఫోకస్ చేసింది



హైడ్రా. హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులతో కలిసి కీలక ఆపరేషన్ చేపట్టేందుకు సిద్ధమైంది. ఇప్పటికే సంచనాలకు కేరాఫ్ అడ్రెస్‌గా ఉన్న హైడ్రా మరో బిగ్ ఆపరేషన్ చేపట్టనుంది. హైదరాబాద్‌లో ట్రాఫిక్‌లో ప్రధాన కారణంగా ఉన్న పుట్‌పాత్‌లు, రోడ్ల ఆక్రణమలపై బుల్డోజర్ల రంగప్రవేశం చేయనున్నాయి. ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉన్న ప్రాంతాలపై మొదట దృష్టి పెడతారు. అక్కడ ఆక్రమణలు ఐడెంటిఫై చేసి దుకాందారులకు నోటీసులు ఇస్తారు. తర్వాత వాటిని కూల్చివేస్తారు. హైదరాబాద్‌లో ట్రాఫిక్‌కు ఎక్కువ ఇబ్బందిగా ఉన్న ప్రాంతాలను గుర్తించేందుకు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్.... ట్రాఫిక్ అదనపు కమిషనర్ పీ విశ్వప్రసాద్‌తో సమావేశమయ్యారు. హైదరాబాద్‌లో ఉన్న ట్రాఫిక్ ఇబ్బందులు పోలీసులు ఇప్పటి వరకు గుర్తించిన మేజర్ లోపాలు, వాటి పరిష్కారానికి చేపట్టాల్సిన చర్యలు చర్చించారు. త్వరలోనే ప్రత్యేక డ్రైవ్ పేరుతో ఆపరేషన్ ఫుట్‌పాత్ ప్రారంభించడానికి సిద్ధమైనట్టు చెప్పారు. హైదరాబాద్‌లో సామాన్యుడి నుంచి బడా వ్యక్తుల వరకు అందరూ ఫేస్ చేసే మొదటి సమస్య ట్రాఫిక్. చిన్న చినుకు పడితే చాలు ఎక్కడి వాహనాలు అక్కడే ఆగిపోతున్నాయి. ఎన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నా... యూటర్న్‌లు తగ్గించినా పరిస్థితిలో మార్పు రావడం లేదు. ఈ సమస్యను కంట్రోల్ చేసేందుకే హైడ్రా, ట్రాఫిక్ పోలీసులు కలిసి పని చేయనున్నారు. ట్రాఫిక్ సమస్యల్లో ఆక్రమణలు పెద్ద శాపంగా గుర్తించిన అధికారులు వాటి పని పట్టాలని నిర్ణయించారు. ఫుట్‌పాత్‌లపై ఉన్న దుకాణాలు, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, టెలిఫోన్ డక్‌లు, చెత్త డబ్బాలు ఇలా చాలా వాటి కారణంగా నగరవాసులు ఇబ్బంది పడుతున్నారు. వీటన్నింటి కారణంగా నీరు ఎక్కడికక్కడ నిలిచిపోతుందని... వాహనాలు ముందుకు కదలడం లేదని, కాలినడక వెళ్లే వాళ్లు కూడా ఇబ్బంది పడుతున్నారని అధికారులు గుర్తించారు. కొందరు రోడ్లను ఆక్రమించుకొని ముందుకు రావడంతో సమస్యలు వస్తున్నాయని అంటున్నారు. దీనికి తోడు నాళాల్లో నీరు వేగంగా వెళ్లేలా కూడా చర్యలు తీసుకుంటారు. పేరుకున్న వ్యర్థాలను యుద్ధ ప్రాతిపదికన తొలగించనున్నారు. రోడ్డుపై నీరు నిలిచిపోయే ప్రాంతాలను గుర్తించి ఆ సమస్యకు కారణాలు తెలుసుకొని విరుగుడు చర్యలు తీసుకుంటారు. చెరువులను ఆక్రమించిన్న కట్టడాలను కూల్చేస్తున్న హైడ్రా ఈ మధ్య కాస్త నెమ్మదించింది. కోర్టు కేసులు, రాజకీయ విమర్శల కారణంగా ఆచితూచి వ్యవహరిస్తోంది. వివాదాలు కోర్టులో ఉన్నందున కాస్త గ్యాప్ ఇచ్చామే తప్ప వెనక్కి తగ్గలేదని హైడ్రా అధికారులు చెబుతున్నారు. ప్రభుత్వం నుంచి కూడా ఆపాలనే ఒత్తిడి లేదని చెబుతున్నారు.చెరువులు ఆక్రమించి నిర్మాణాలు చేపట్టిన వారికి ఇప్పటికే నోటీసులు ఇచ్చారు. వారిలో చాలా మంది కోర్టులకు వెళ్లారు. ఆ కేసులో ఇప్పుడు కోర్టులో నడుస్తున్నాయి. వాటిపై క్లారిటీ వచ్చిన తర్వాత మళ్లీ పునః ప్రారంభించనున్నారు.

## రేషన్ కార్డు ఉంటే బియ్యం, గోధుమలు

**హైదరాబాద్, అక్టోబరు 19, పెన్ పవర్:** తెలంగాణ ప్రభుత్వం హామీల అమలులో భాగంగా మరో కీలక నిర్ణయం తీసుకుంది. రేషన్ కార్డుల ద్వారా పేదలక ప్రస్తుతం పంపిణీ చేస్తున్న దొడ్డు బియ్యం పక్కదారి పడుతున్నాయి. పేదలు



వాటిని తినకుండా అమ్మేస్తున్నారు. దీంతో అవి చివరకు రైస్ మిల్లులు లేదా మహారాష్ట్రకు తరలిపోతున్నాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మిల్లర్ల రీసైక్లింగ్ దందాకు చెక్ పెట్టాలని నిర్ణయించింది. ఈ క్రమంలో రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేయాలని నిర్ణయించింది. జనవరి నుంచి దీనిని అమలు చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ఇదివరకే ప్రకటించారు. తాజాగా రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మరోమారు సన్న బియ్యం పంపిణీపై స్పష్టత ఇచ్చారు. జనవరి నుంచి రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేస్తామని తెలిపారు. రేషన్ కార్డు ఉన్న అందరికీ ఒక్కొక్కరికీ 6 కిలోల చొప్పున బియ్యం అందిస్తామని తెలిపారు. త్వరలో జారీ చేసే ఫ్యామిలీ డిజిటల్ కార్డుల ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేస్తామని వెల్లడించారు. అర్హులైన నిరుపేదలకే ఇందిరమ్మ ఇళ్లు అందిస్తామని తెలిపారు.రేషన్ కార్డు ఉన్నవారికి ప్రస్తుతం బియ్యం ఒక్కటే పంపిణీ చేస్తున్నారు. గతంలోఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలో రేషన్ కార్డుపై పేదలకు సబ్సిడీ ధరకు చక్కెర, బియ్యం, గోధుమలతోపాటు 9 రకాల సరుకులు పంపిణీ చేసేవారు. తాజాగా కాంగ్రెస్ తెలంగాణలో అధికారంలోకి వచ్చింది. ఈ క్రమంలో పేదల కోసం బియ్యంతోపాటు మరికొన్ని సరుకులు ఇవ్వాలని భావిస్తోంది. ఈ విషయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా ప్రకటించారు. రేషన్ కార్డు పేదలకు మాత్రమే ఉంటుందని, రేషన్ కార్డుకు, ప్రభుత్వ పథకాలకు సంబంధం ఉండదని తెలిపారు, ఆరోగ్యశ్రీతో కూడారేషన్ కార్డుకు సంబంధం లేదని తెలిపారు. త్వరలోనే ఫ్యామిలీ డిజిటల్ కార్డులు జారీ చేస్తామని తెలిపారు.ఫ్యామిలీ డిజిటల్ కార్డుల ద్వారా ప్రభుత్వ పథకాలు అమలు చేస్తామన్నారు. ఈ కార్డుల ఆధారంగానే అర్హులను గుర్తిస్తామని వెల్లడించారు. రేషన్ కార్డు ఉన్నవారే పథకాలకు అర్హులనే అపోహలు వీడేలా డిజిటల్ కార్డులు జారీ చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ కార్డులో ఫ్యామిలీ పూర్తి సమాచారం ఉంటుందని పేర్కొన్నారు.

## మియాపూర్ చిరుత అప్డేట్

### అడవి పిల్లిగా నిర్ధారించిన అధికారులు

**హైదరాబాద్ పెన్ పవర్:** శుక్రవారం రాత్రి మియాపూర్లో పులి కలకలం పై ఫారెస్టు అధికారులు తెర దించారు. భవన నిర్మాణ కార్మికుడు తను పనిచేస్తున్న సమీపంలోనే చెట్ల మధ్యలోంచి సంచరిస్తున్న జంతువు వీడియోను చిత్రీకరించాడు. అది కాస్త సోషల్ మీడియా లో చిరుతగా వైరల్ కావడంతో స్థానిక మియాపూర్ పోలీసులు అప్రమత్తమై ఫారెస్టు అధికారులకు సమాచారం అందించారు. శంషాబాద్ ఫారెస్టు డివిజన్ ఆఫీసర్ విజయ ఆనందరావు, మేడ్చల్ ఎఫ్ డి ఓ జానకి రామ్ లు సంఘటన స్థలానికి చేరుకొని జంతు సంచరించిన ప్రాంతంలో దాని అడుగులను పరిశీలించగా అది అడవి పిల్లి అని తేల్చారు. అది చిరుత పులి కాదని స్థానికులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.

## నేటి స్త్రీ సంస్థ ఆధ్వర్యంలో 3కే వాక్ పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**హైదరాబాద్ పెన్ పవర్:** కూకట్ పల్లి ఐడియల్ చెరువు వద్ద నేటి స్త్రీ సంస్థ ఆధ్వర్యంలో 3కే వాక్ లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వంలో కూకట్ పల్లిలో మొట్టమొదటి మహిళ పార్క్ ఏర్పాటు చేసారు. పోటీ ప్రపంచంలో మహిళలే అందరికీ ఆదర్శంగా నిలవాలి. నిత్యం వాకింగ్ వ్యాయాయం చేయడం వల్ల ఆరోగ్యంగా ఉంటారు. హైదారాబాద్ నగరంలో కాలుష్యం, ఉద్యోగ వత్తిడి అధిగమించాలి అంటే వ్యాయామే ప్రత్యామ్నాయమని అయన అన్నారు.

# బిష్ణోయ్ కమ్యూనిటీలో మృతదేహాలను ఏం చేస్తారో తెలుసా ?

**జైపూర్, అక్టోబరు 19, పెన్ పవర్:** పర్యావరణ పరిరక్షణ కోసమే ఈ ఆచారం నిర్వహిస్తామని సమాజ ప్రజలు అంటున్నారు. రాజస్థాన్‌లో బిష్ణోయ్ కమ్యూనిటీ ఎక్కువగా నివసిస్తోంది.కృష్ణ జింకలను పూజించే బిష్ణోయ్ కమ్యూనిటీ ప్రకృతిని ప్రేమిస్తుంది. గురు జంభేశ్వరుని 29 నియమాలలో అటవీ సంరక్షణ, వన్యప్రాణుల సంరక్షణ ప్రముఖమైనవి. ఈ సమాజం హిందూ మతంలో ఒక భాగం. కానీ ఆ కమ్యూనిటీలో భిన్నంగా అనిపించే కొన్ని ఆచారాలున్నాయి. అటువంటి ముఖ్యమైన ఆచారం అంత్యక్రియలు. బిష్ణోయ్ సమాజంలో మృతదేహానికి చితి పెట్టరు. గొయ్యి తవ్వి పూడ్చిపెడతారు. ఈ ప్రక్రియను సాయిలింగ్ అంటారు. పర్యావరణ పరిరక్షణ కోసమే ఈ ఆచారం నిర్వహిస్తామని సమాజ ప్రజలు అంటున్నారు. రాజస్థాన్‌లో బిష్ణోయ్ కమ్యూనిటీ ఎక్కువగా నివసిస్తోంది. దీని తర్వాత వారు హర్యానా తర్వాత మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలకు విస్తరించారు. బిష్ణోయ్ ఒక శాఖ 1485లో బికనేర్‌లోని ముఖమ్ గ్రామంలో గురు జంభేశ్వర్ చేత సెటిల్ అయింది. ఈ విభాగంలో చేరే వ్యక్తుల కోసం ప్రవర్తనా నియమావళి ఆయన ఆధ్వర్యంలో రూపొందించబడింది. దీనిలో 29 నియమాలు నిర్దేశించబడ్డాయి. వీటిలో జంతువులు, పర్యావరణ ప్రేమకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారు. ఈ శాఖ ఆచారాలు కూడా భిన్నంగా ఉంటాయి. వీటిలో అంత్యక్రియలు కూడా ఉన్నాయి.కరుడుగట్టిన గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్, బాబా సిద్ధిఖీ హత్య తర్వాత, బిష్ణోయ్ సంఘం వార్తల్లో నిలిచింది. బిష్ణోయ్ సమాజంలో గురు జంభేశ్వర్ అన్ని ఆచారాలను చాలా సరళమైన పద్ధతిలో అమలు చేశారు. ఃతిబష్ట్రనిసీతిబఎ.నీతీణ ప్రకారం.. బిష్ణోయి కమ్యూనిటీ భిన్నమైన ఆచారాలను కలిగి ఉంటుంది. హిందువులలో 12 రోజుల నిడివి గల పటక్ (సోగ్) ఉండగా, బిష్ణోయ్ శాఖలో మూడు రోజుల సుతక్ ఉంది. అంత్యక్రియల కోసం తన పూర్వీకుల భూమిలో ఒక గొయ్యి తవ్వి, తన మృతదేహాన్ని పూడ్చిపెట్టమని శాఖ వ్యవస్థాపకుడు గురు జంభేశ్వర్ కోరాడు.బిష్ణోయ్ శాఖ నియమాల ప్రకారం.. ఏ వ్యక్తి మరణించిన బిష్ణోయ్ కమ్యూనిటీలో దహనం చేయరు. గురు జంభేశ్వర్ మహారాజ్ దీనిని తీవ్రంగా వ్యతిరేకించారు. దీనికి కారణం అటవీ సంరక్షణ. మృతదేహాన్ని కాల్చడానికి కలప అవసరమని.. దీని కోసం పచ్చని చెట్లను నరికివేస్తారు. మృతదేహాలను కాల్చడం వల్ల గాలి కలుషితమవుతుందని ఈ సమాజం విశ్వసిస్తుంది, అందుకే సమాజంలో దహన సంస్కారాలు చేయడానికి గురు జంభేశ్వర్ మహారాజ్ నిర్ణయం తీసుకున్నారు. నేటికీ సమాజం దానిని అనుసరిస్తూనే ఉందిబిష్ణోయ్ కమ్యూనిటీలో.. ఎవరైనా చనిపోయినప్పుడు, అతని మృతదేహాన్ని నేలపై పడుకోబెడతారు. నిబంధనల ప్రకారం మృతదేహానికి ఫిల్టర్ చేసిన నీటిలో గంగాజలం కలిపి స్నానం చేస్తారు. అప్పుడు అది కాటన్ గుడ్డ (కవచం) కడతారు. పురుషుడు తెలుపు, వివాహిత లేదా కన్య ఎరుపు, వితంతువు నలుపు, ఋషులు సాధువులు కుంకుమపువ్వు రంగు వస్త్రంతో కప్పబడి ఉంటారుమృత దేహాన్ని మృతుడి కుమారుడు లేదా సోదరుడి భుజాలపై మోస్తూ దహన సంస్కారాల స్థలానికి చేరవేస్తారు. అంతిమయాత్రలో పాల్గొన్న ప్రజలంతా కాలినడకన నడుస్తారు. మృతుడి భూమిలో గొయ్యి తవ్వి మృతదేహాన్ని పూడ్చివేస్తారు. సమాజంలోని ప్రజలు ఆ గొయ్యిని ఇల్లు అంటారు. ఏడడుగుల లోతు, రెండుమూడు అడుగుల వెడల్పుతో తవ్వుతారు. మృత దేహాన్ని ఇంట్లోకి తీసుకొచ్చిన తర్వాత ఉత్తరం వైపు ఉండేలా చేస్తారు. ఈ సమయంలో మరణించిన వ్యక్తి కుమారుడు మృతదేహం నోటికి పెట్టిన గుడ్డను తీసివేసి, 'ఇది మీ ఇల్లు' అని చెవిలో చెబుతాడు. ఆ తర్వాత మృతదేహాన్ని చేతులతో మట్టి వేసి పూడ్చివేస్తారు.మృత దేహాన్ని పూడ్చిపెట్టిన తర్వాత గుంతపై నీళ్లు పోస్తారు. అప్పుడు మృతదేహాన్ని భుజాన వేసుకున్న వారందరూ దానిపై స్నానం చేస్తారు. అంత్యక్రియలకు వచ్చిన మిగిలిన వారు సమీపంలో స్నానం చేసి, బట్టలు ఉతికి, ఇతర బట్టలు వేసుకుంటారు. ఇంటికి తిరిగి వచ్చి, ఆచారాన్ని నిర్వహించిన తరువాత, మరణించిన వారి కుటుంబ సభ్యులు క్షౌరకుడు చేత గుండు చేయించుకుంటారు. దీనిని ఖిజ్మత్ కుంతి అని పిలుస్తారు. ఈ విధంగా బిష్ణోయ్ కమ్యూనిటీలో మృతదేహాన్ని దహనం చేస్తారు.

# లోకేష్ 2.0



**విజయవాడ, అక్టోబరు 19, ( పెన్ పవర్:** ఒక రాజకీయ నాయకుడికి అంశాల మీద పట్టు ఉండాలి. ప్రజా సమస్యల మీద అవగాహన ఉండాలి. వాటన్నింటికి నుంచి రాజకీయ చతురత ఉండాలి. ఇలాంటప్పుడే ఆ రాజకీయ నాయకుడు లోని అసలు కోణం ప్రజల్లోకి వెళ్తుంది. అలాంటి సందర్భం నారా లోకేష్ నుంచి ఆవిష్కృతమైంది. ఇటీవల పలు జాతీయ మీడియా సంస్థలు నారా లోకేష్ ను ఇంటర్వ్యూ చేశాయి. ప్రత్యేక కార్యక్రమాలు కూడా నిర్వహించాయి. సహజంగానే ఒక రాజకీయ నాయకుడికి చిరాకు పెట్టే ప్రశ్నలు వేయడానికి పాత్రికేయులు ఎప్పుడూ ముందుంటారు.. దానికి జాతీయ మీడియా మినహాయింపు కాదు.. ప్రఖ్యాత ఎన్డిటీవీ, టైమ్స్ నౌ వంటి చానల్స్ రాహుల్ గాంధీ.. అఖిలేష్ యాదవ్ ను ఉద్దేశించి ప్రశ్నలు అడిగితే.. దానికి లోకేష్ వ్యూహ చతురతతో కూడిన సమాధానాలు ఇచ్చారు." రాహుల్ గాంధీని పాదయాత్ర మార్చింది. దానిని నిన్ను నమ్ముతున్నాను. ఆయనలో నేను కొన్ని అంగీకరించని విధానాలు కూడా ఉన్నాయి.. భారత్ అంటే సంక్షేమ మాత్రమే కాదు. సంక్షేమాన్ని, అభివృద్ధిని ఏకీకృతం చేయాల్సిన అవసరం ఉంది. వారిది స్థాయి దాటిపోయిన సంక్షేమం.. అలాంటప్పుడు హామీలు ఇచ్చే సమయంలో కొంచెం జాగ్రత్తగా ఉండాలి.. రాహుల్ గాంధీకి దేశాన్ని నడిపించే సామర్థ్యం ఉందా? లేదా? అనే ప్రశ్నలకు కాలం సమాధానం చెబుతుంది.. ఇక ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి అఖిలేష్ యాదవ్ ఎంతో కొంత మేలు చేశారు. ఆయన తదుపరికాలానికి ముఖ్యమంత్రి అవుతారా? ప్రతిపక్షానికి పరిమితం అవుతారా? అనే ప్రశ్నలకు త్వరలోనే సమాధానం లభిస్తుంది. మమతా బెనర్జీ అంటే నాకు గౌరవం. ఒక స్త్రీ మూర్తిగా ఆమెను గౌరవిస్తాను. కాకపోతే ఇటీవల బెంగాల్ రాష్ట్రంలో చోటు చేసుకున్న సంఘటనలు ఒకింత ఆమెకు కష్టకాలం.. త్వరలోనే వాటి నుంచి ఆమె బయటపడతారని నమ్మకం ఉందని" నారా లోకేష్ పేర్కొన్నారు.ప్రస్తుతం నారా లోకేష్ ఎన్డీఏ కూటమిలో ఉన్నారు. జాతీయ మీడియా ప్రముఖంగా ఇండియా కూటమిలోని నాయకుల లోపాలను ప్రశ్నిస్తూ లోకేష్ ఎదుట ప్రశ్నలు సంధించింది. దీనికి నారా లోకేష్ ఒక రాజకీయ నాయకుడిలాగా స్పందించలేదు. ఆకాశం దొరికింది కదా అని విమర్శలు చేయలేదు. ఒక హుందాతనాన్ని ప్రదర్శించారు. నేర్పరితనాన్ని అవలంబించారు. అందువల్లే జాతీయ మీడియా సైతం ఆయనకు సలాం చేసింది. ఇక చివరిగా నారా చంద్రబాబు నాయుడు అరెస్టుకు సంబంధించి ప్రశ్న ఎదురైనప్పుడు.. లోకేష్ భావోద్వేగానికి గురయ్యారు.." అది నాకు కష్టకాలం. మా కుటుంబానికి విచారకరమైన సమయం. పార్టీ కూడా ఇబ్బంది పడే సందర్భం. అలాంటి సమయంలో మాకు దేశం నుంచి స్పందన లభించింది. హైదరాబాదులో ప్రజలు కృతజ్ఞతలు చూపించారు. వేలాది మంది ఐటి ఉద్యోగులు ఆయనకు బాసటగా నిలిచారు. చివరికి న్యాయం గెలిచింది. జైల్లో ఉన్నప్పుడు చంద్రబాబు గారిని చూసిన తర్వాత నేను జీర్ణించుకోలేకపోయాను. అంతకుముందు నేను ఎప్పుడు ఎవరినీ జైల్లో వెళ్లి కలవలేదు. తొలిసారి చంద్రబాబును జైల్లో కలిశాను.. చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు రాజమండ్రి జైలును అభివృద్ధి చేశారు. ఆయనను కలవడానికి వెళ్ళినప్పుడు అక్కడి అధికారులు ఆ విషయాన్ని చెప్పారు. ఇక ప్రతీకార రాజకీయాలు చేయాల్సిన అవసరం లేదు.. ప్రజలు మాకు ఓటు వేసింది ప్రతీకారం తీర్చుకోమని కాదు.. రాష్ట్రాన్ని ముందు వరుసలో ఉంచాలని.. అదే విధానాన్ని మీకు కొనసాగిస్తాం. రెడ్ బుక్ ట్రాప్ లో ప్రతిపక్షాలు ఉన్నాయి. తప్పు చేస్తే కచ్చితంగా శిక్ష పడుతుంది. అందులో ఎటువంటి అనుమానం లేదని" లోకేష్ వ్యాఖ్యానించడం పార్టీ వర్గాల్లో భరోసా నింపుతోంది. మొత్తంగా పాదయాత్ర ద్వారా మరింత పరిపక్వత సాధించిన నారా లోకేష్ 2.0 ను పార్టీ భవిష్యత్తు ఆశాకిరణం లాగా ఆవిర్భవించేలా చేస్తోంది.

# భారత్ చుట్టేస్తారా...

## 5 నెలల పాటు గోల్డెన్ చారియట్ ట్రైన్




**ముంబై, అక్టోబరు 19, పెన్ పవర్:** ప్రపంచంలో రైల్వే వ్యవస్థ కలిగిన దేశాల్లో భారత్ ఐదో స్థానంలో ఉంది. శతాబ్దాల క్రితం నుంచే భారత్‌లో రైలే మార్గాలు ఉన్నాయి. పట్టాలపై రైళ్లు పరిగెత్తుతున్నాయి. సామాన్యుల నుంచి ధన వంతులను తరలించే రైళ్లు కూడా అందుబాటులోకి వచ్చాయి.భారతదేశంలోని అత్యంత విలాసవంతమైన రైళ్లలో ఒకటైన ది గోల్డెన్ చారియట్. ఈ రైలు దేశం చుట్టూ తిరుగుతుంది. భారతదేశంలోని చారిత్రక, సాంస్కృతిక వైవిధ్యం కలిగిన రాష్ట్రాలను కలుపుతూ ప్రయాణం సాగుతుంది. ఈ రైలు ఏడాదికి ఒకసారి మాత్రమే నడుస్తుంది. సెప్టెంబర్‌లో ప్రయాణం మొదలుపెట్టి ఏప్రిల్ వరకు రైలు ప్రయాణం సాగుతుంది. ఈ రైలు రాజస్థాన్, ఢిల్లీ, జోద్‌పూర్, ఉదయపూర్, చిత్తోర్‌గఢ్, సవాయి, మాధోపూర్, జైపూర్, ఖజురహో, వారణాసి, ఆగ్రా, జెపూర్, సవాయి మాధోపూర్ ? చిత్తోర్‌గఢ్ ? ఉదయపూర్ ? జైసల్మేర్ ? జోధ్‌పూర్ ? భరత్‌పూర్, ముంబై ? నాసిక్ ? ఔరంగాబాద్ (ఎల్లోరా గుహలు) ? అజంతా గుహలు ? కొల్హాపూర్ ? గోవా ? సింధుదుర్గ్, రణతంబోర్ ? ఫతేపూర్ సిక్రీ, గ్వాలియర్, లక్నో, బెంగళూరు, మైసూర్, శ్రీరంగపట్నం, కబిని, హాసన్, బేలూరు, హళేబీడ్, శ్రావణబెళగొళ, హోస్పేట్, హంపి, గడగ్, బాదామి పట్టడకల్, గోవా, బెంగళూరు, చెన్నై, మహాబలిపురం, పాండిచ్చేరి, తంజావూరు,తిరుచ్చి, మధురై, త్రివేంద్రం, అలెప్పీ, కొచ్చి మీదుగా ప్రయాణం సాగిస్తుంది.భారతదేశంలో రైళ్లకు సాధారణంగా చాలా చెడ్డ పేరు ఉంటుంది, కానీ ఇది కాదు. ఇది మరొక రైలు మాత్రమే కాదు, పట్టాలపై ఉన్న హోటల్. గోల్డెన్ రథం కర్ణాటకను పాలించిన శాశ్వతమైన రాజవంశాల విలాసవంతమైన మరియు శైలిని సూచిస్తుంది. రైలులో 19 అందమైన కోచ్‌లు ఉన్నాయి, ఇందులో 11 ప్యాసింజర్ కోచ్‌లు మైసూర్ మరియు బేలూర్?హళేబీడ్ శైలి నుండి ప్రేరణ పొందాయి. ప్రామాణిక గదిలో చాలా సౌకర్యవంతమైన పడకలు (రెండు సింగిల్ లేదా ఒక డబుల్), ఒక పెద్ద అద్దం, ఒక టేబుల్ ఉంటుంది. వేడి నీటి స్నానంతో ఆశ్చర్యకరంగా పెద్ద బాత్రూమ్ కూడా ఉంది. అదనంగా, ఛానెల్‌లు, సినిమాలు ఎంచుకునే ప్లాస్మా టీవీ ఉంటుంది. ప్రతి గదిలో ఒక పెద్ద కిటికీ కూడా ఉంది. రెండు రెస్టారెంట్లు, 24/7 తెరిచిన బార్, స్పా మరియు వ్యాయామశాల కూడా ఉన్నాయి.బహుశా ప్రతి ఒక్కరూ ధరపై ఆసక్తి కలిగి ఉంటారు. సంక్షిప్తంగా, అటువంటి లగ్జరీ చౌకగా లేదు. సగటున, మీరు ఒక రాత్రికి ఒక్కొక్కరికి 600 డాలర్ల నుంచి 1,200 డాలర్ల వరకు చెల్లించాలి. అయితే, ఇది అన్ని కలుపుకొని ఉంది. వసతి, భోజనం, మద్యం కోసం ఓపెన్ బార్ (కొన్ని రైళ్లలో), గైడెడ్ టూర్లు, ఎంట్రీ ఫీజులు, బస్సు ప్రయాణాలు మరియు బోర్డులో అదనపు ఆకర్షణలు.విలాసవంతమైన ప్రయాణం యొక్క ప్రసిద్ధ చిత్రం ఉన్నప్పటికీ, రిటైర్డ్ వ్యక్తులు బోర్డులో మెజారిటీలో లేరు. అందరూ ప్రయాణం చేయవచ్చు. భారతదేశంలో లగ్జరీ రైలుతో ప్రయాణించడం 'జీవితకాలంలో తప్పక చేయవలసిన' అనుభవం.

# దేవస్థాన స్థలంలో మద్యం దుకాణం



**నందిగామ పెన్ పవర్:** పాత బస్టాండ్ లో శ్రీ శుఖశామలాంబ సమేత రామలింగేశ్వర దేవస్థానానికి చెందిన స్థలంలో మద్యం దుకాణం ప్రారంభించారు మద్యం షాపు నిర్వాహకులు. సమాచారం తెలుసుకున్న కార్యనిర్వాణాధికారి గంగాధర్ మద్యం దుకాణం వద్దకు చేరుకున్నారు. దేవాదాయ నిబంధనలు ప్రకారం, ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఆక్ట్ ప్రకారం దేవస్థానం స్థలాలలో గుడి, బడి పరిసర ప్రాంతాల్లో మద్యం దుకాణం నిర్వహించరాదనే నిబంధనలను ఉన్నాయని అభ్యంతరం వ్యక్తం చేసారు. దాంతో మద్యం దుకాణదారులు అయనతో వాగ్వాదానికి దిగారు.

## అది చిరుత కాదు.. అడవి పిల్లి




**రంగారెడ్డి పెన్ పవర్:** శుక్రవారం రాత్రి మియాపూర్ మెట్రో స్టేషన్ వెనక చిరుత ఆకారంలో అడవి పిల్లి కనిపించడంతో.. అది చిరుతపులే అని భావించి స్థానికులు ఆందోళన చెందారు. పోలీసులూ, అటవీ అధికారులకు సమాచారం ఇచ్చారు. వారంతా అక్కడికి వచ్చి స్థానికులను వివరాలు అడిగారు. స్థానికులు తీసిన వీడియోని పరిశీలించారు. వీడియోని చూస్తే, అది చిరుతపులి లాగానే కనిపిస్తోంది. అది అడవి పిల్లి అని నిర్ధారించారు. వన్యప్రాణులకు ఆవాసమయిన అడవులు తగ్గిపోవడం వల్లే ఇలా బయటకు వస్తున్నాయని నిపుణులు చెబుతున్నారు.

## ఇంటర్ విద్యార్థిని హత్య చేసిన ఉన్మాది

**కర్నూలు పెన్ పవర్:** ప్రేమించలేదని ఓ ఉన్మాది ఇంటర్ విద్యార్థిని హతమార్చాడు. విద్యార్థిని అశ్విని నోట్లో సన్నీ పురుగుల మందు పోసి హత్య చేసాడు. ప్రేమను నిరాకరించిందని కిరాతకానికి పాల్పడ్డాడు. ఇంట్లో ఎవరూలేని సమయంలో ఉన్మాది సన్నీ తెగబడ్డాడు. ఆస్పరి మండలం నగరూరులో ఘటన జరిగింది. అశ్విని తల్లిదండ్రుల ఫిర్యాదు మయేరకు పోలీపసులు , కేసు నమోదు చేసారు.

## కొండచిలువ హతం

**అమరావతి పెన్ పవర్:** ఉండవల్లి గ్రామంలో గత కొద్ది రోజులుగా రైతులకు ప్రజలకు ఓ కొండచిలువ కంటిమీద కునుకు లేకుండా చేసింది. ఉండవల్లి చిన్న ఆంజనేయస్వామి గుడి సమీపంలో ఓ అపార్ట్మెంట్ దగ్గర సుమారు పది అడుగులు ఉన్న కొండచిలువని స్థానికులు గుర్తించి చంపివేసారు. కొండ చిలువను చంపేయడంతో రైతులు కొంత ఊరట చెందారు.

## సాగర్ నుంచి వరద నీరు విడుదల



**నల్లగొండ పెన్ పవర్:** నాగార్జునసాగర్ ప్రాజెక్టు 8 గేట్లు ద్వారా.. 64 వేల 800 క్యూసెక్కుల నీటిని అధికారులు విడుదల చేసారు. సాగర్ ప్రాజెక్టు నీటిమట్టం: 590 / 590 దఅడుగులు. డ్యామ్ నీటి సామర్థ్యం: 312 / 312.0450. కుడి కాలువ: 6,324 క్యూసెక్కులు. ఎడమ కాలువ: 6,022 క్యూసెక్కులు. మెయిన్ పవర్ హౌజ్: 29,313 క్యూసెక్కులు. ఇన్ ఫ్లో ‌ఢ ఔట్ ఫ్లో: 1 లక్షా 8 వేల 249 క్యూసెక్కులు.

## ఫోన్ డ్రైవింగ్ పై పోలీసుల స్పేషల్ డ్రైవ్

**విజయవాడ: పెన్ పవర్:** వాహనం నడుపుతూ ఫోన్లు మాట్లాడుతున్న వారిపై పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. మహాత్మాగాంధీ రోడ్డులో ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడుపుతున్న వారిని పట్టుకున్నారు. పలువురికి కౌన్సెలింగ్ ఇచ్చి మరికొందరికి జరిమానా విధించారు. ఫోన్ మాట్లాడుతూ డ్రై చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## గుడ్డులో కోడిపిల్ల

**హైదరాబాద్ పెన్ పవర్:** అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులు, కిశోర బాలికలు, గర్భిణులకు పెట్టే ఆహారం నాణ్యత లోపిస్తోంది. తాజాగా చిన్నారులకు ఇచ్చే ఉడకబెట్టిన కోడిగుడ్డులో కోడిపిల్ల రావడం సంచలనంగా మారింది. ఖైరతాబాద్ నియోజకవర్గంలోని ఓ అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు గుడ్లు పంపిణీ చేయగా ఆ గుడ్డును ఇంటికి తీసుకెళ్లిన లబ్దిదారులు ఉడకబెట్టి పొట్టు తీసి చూడగా చనిపోయిన కోడిపిల్ల ప్రత్యక్షం కావడంతో చిన్నారుల తల్లిదండ్రులు షాక్ అయ్యారు. ఇదేమిటని అంగన్వాడీ టీచర్ను ప్రశ్నించగా తనకేం తెలియదని తనకు అందజేసిన గుడ్లను తాను సరఫరా చేసినట్లు సమాధానం చెప్పింది. గత కొద్ది రోజులుగా నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న అనేక కేంద్రాల్లో ఈ సమస్య ఉత్పన్న మైనట్లు సమాచారం. పిల్లలు, కిశోర బాలికలు, గర్భిణులు, బాలింతలకు సరఫరా చేసే పౌష్టికా హారంపై సరైన నిఘా లేకపోవడంతో నాసిరకం ఉత్పత్తులను కేంద్రాలకు సరఫరా చేస్తున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. పాడైపోయిన గుడ్లు తిని కొందరు పిల్లలు అస్వస్థతకు గురై నట్లు కూడా సమాచారం.

## తాతమ్మను హతమార్చిన మనవడు

**మేడ్చల్ పెన్ పవర్:** మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం జరిగింది.మండలంలోని రావల్ కోల్ గ్రామంలో గంజాయి మత్తు లో వృద్ధురాలి దారుణ హత్య చేశారు.పింఛన్ డబ్బులు కోసం బాలమ్మ (66) అనే వృద్ధురాలిని తల పై కొట్టి దారుణంగా మనుమడు ప్రశాంత్(21) హత్య చేశాడని పోలీసులు అనుమానిస్తున్నారు.ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.ఇంక పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## సికింద్రాబాద్ లో బంద్




**సికింద్రాబాద్.. పెన్ పవర్:** కుమ్మరిగూడలోని లోని ముత్యాలమ్మ దేవాలయంలోని అమ్మవారి విగ్రహం పైన దాడి ఘటన నేపద్యంలో నేడు పలు హిందూ సంఘాలు సికింద్రాబాద్ బందుకు పిలుపు నిచ్చిన నేపద్యంలో సికింద్రాబాద్ లోని పలు హోటల్స్, వాణిజ్య సముదాయాలు తెరవకుండా స్వచ్ఛందంగా బంద్ కుసహకరిస్తున్నారు. బందుకు మద్దతుగా హిందూ సంగాలే కాకుండా పార్టీలకతీతంగా అన్ని వర్గాల ప్రజలు మద్దతు తెలుపుతుండడం గమనార్హం. సికింద్రాబాద్ లోని సీతాఫలమండి, అడ్డగుట్ట, మారేడ్ పల్లి, బేగంపేట్, రాణిగంజ్ రహదారులలోని దుకాణాలన్ని బందుని పాటిస్తున్నాయి. ముఖ్యంగా నగరంలోని ప్రధాన హోటల్స్ ప్యారాడైజ్, ఆల్ఫా, కామత్, తాజ్ మహల్ హోటల్స్ కూడా తెరవకుండా స్వచ్ఛందంగా బంద్ కు సహకరిస్తున్నారు. ముఖ్యంగా బంధును తెలియచేస్తూ హిందూ సంఘాల శ్రేణులతో పాటు సామాన్య ప్రజలు సైతం బందుకు సంబంధించిన పోస్టర్ ను గురువారం నుండే సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొట్టించడంతో పాటు తమ తమ వాట్సాప్ స్టేటస్ గా పెట్టుకోవడం గమనార్హం. ఇందులో బీజేపీ అనుబంధ సంఘాల వారితో పాటు టీడీపీ, జనసేన, బీఆర్ఎస్ తో పాటు కాంగ్రెస్ కు చెందిన వారు కూడా ఉండడం గమనార్హం.

## పోచమ్మ ఆలయంలో దొంగతనానికి యత్నం

**మహేశ్వరం పెన్ పవర్:** బడంగ్పేట్ గ్రామము పోచమ్మ దేవాలయంలో అర్ధరాత్రి ఓ యువకుడు దేవాలయం యొక్క శిఖరాన్ని ధ్వంసం చేసి హుండీలో ఉన్న డబ్బులను దొంగతనం చేస్తుండగా స్థానికులు పట్టుకొని పోలీసులకు అప్పగించారు.

## పెద్దపల్లి జిల్లా గుంజపడుగులో ముసుగు దొంగ కలకలం

**సిసి కెమెరాలో రికార్డు అయిన ముసుగు దొంగ దాడి యత్నం**

**విచారణ చేపట్టిన మంథని పోలీసులు**

**పెద్దపల్లి పెన్ పవర్:** మంథని మండలం గుంజపడుగు గ్రామంలో ముసుగు దొంగ హల్ చల్ చేశాడు. గ్రామ ప్రధాన కూడలి సమీపంలో ఓ మహిళ మినీ ఏటీఎం నిర్వహిస్తోంది. రాత్రి పొద్దుపోయిన తర్వాత ముసుగు ధరించిన ఓ వ్యక్తి వచ్చి, కత్తితో ఆమెపై దాడికి యత్నిస్తూ, డబ్బులు లాక్కునే ప్రయత్నం చేశాడు. బాధితురాలు అక్కడున్న కుర్చీని అతనిపై విసిరేసింది. కేకలు వేయడంతో స్థానికులు చేరుకొని, ఆ దొంగను పట్టుకునే ప్రయత్నం చేశారు. కానీ, అతను చెరువు కట్ట వైపు పారిపోయాడు. ఈ ఘటనకు సంబంధించిన సీసీ కెమెరాలో రికార్డు అయింది. సిసి ఫుటేజ్ ఆదారంగా ముసుగు దొంగ కోసం పోలీసులు గాలిస్తున్నారు.

## తమన్నా జైలు తప్పదా...




**కోహినూరు, అక్టోబరు 19, పెన్ పవర్:** హెచ్‌పీజడ్ క్రిప్టో కరెన్సీ పేరుతో మల్టీ క్రోర్ స్కాం జరిగినప్పుడు దేశంలో సంచలనం సృష్టించింది. భారీ ఎత్తున లాభాలు వస్తాయని..బిట్ కాయిన్స్ మైనింగ్ చేస్తామని ప్రచారం చేసుకున్న ఊఖజి టోకెన్ అనే సంస్థ మోసాలకు పాల్పడింది. ఈ సంస్థపై మొదట నాగాలాండ్ లో కేసు నమోదు అయింది. హెచ్‌పీజడ్ టోకెన్ సంస్థ ప్రత్యేక యాప్ ను సిద్ధం చేసి అసలు లేని క్రిప్టో కరెన్సీ మైనింగ్ మెషిన్స్ మీద పెట్టుబడి పెట్టాలని ప్రజల్ని నమ్మించింది. ఈ సంస్థ పెద్ద ఎత్తున డబ్బులు వసూలు చేసి మనీలాండరింగ్ కు పాల్పడినట్లుగా ఆరోపణలు ఉన్నాయి. ఈ కేసులోనే తమన్నా భాటియాను ఈడీ విచారణకు పిలిచి ప్రశ్నించింది. అయితే తమన్నా ఈ స్కాంలో నేరుగా ఎక్కడా పాల్గొనలేద.కానీ హెచ్‌పీజడ్ సంస్థ నుంచి ఆమెకు కొన్ని పేమెంట్స్ అందాయి. ఆ పేమెంట్స్ కేవలం ఆ సంస్థ నిర్వహించిన ఈవెంట్స్ పాల్గొనేందుకు చేసినవి. ఈ అంశంపై ప్రశ్నించేందుకే ఈడీ ఆమెను పిలిపిచింది. ఈ యాప్ విషయంపై తమన్నాపై ఎలాంటి ఆరోపణలు కానీ..మనీలాండరింగ్ చేసినట్లుగా కేసులు కానీ లేవు. అదే సమయంలో ఈ యాప్ విషయంలో ఆమె ఇన్వాల్వ్ మెంట్ ఉన్నట్లుగా కూడా ఎక్కడా ఈడీ చెప్పలేదు. ఓ ఈవెంట్ కు హాజరవడం వల్ల ఆమెకు అందిన డబ్బు విషయంలో మాత్రమే ప్రశ్నించేందుకు పిలిపించారు. మూడేళ్ల కిందట ఈ కంపెనీపై మొదటి సారి నాగాలాండ్ లోని కోహిమ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయింది. అవడానికి నాగాలాండ్ కేంద్రమే అయినా హైదరాబాద్‌లోనూ లింకులు ఉన్నాయి. హైదరాబాద్ నుంచి ఆపరేట్ అవుతున్న మూడు చైనీస్ కంపెనీలకు ఈ యాప్ తో సంబంధాలు ఉన్నాయి. ఈ మూడు కంపెనీ హైదరాబాద్ లోని రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ వద్ద రిజిస్టర్ అయ్యాయి. యాప్ ద్వారా సేకరిస్తున్న నగదును ఈ మూడు కంపెనీల ద్వారా మనీలాండరింగ్ చేశారు. క్రిప్టో కరెన్సీని మైనింగ్ చేయాలంటే పెద్ద పెద్ద యంత్రాలు కావాలని ఆ యంత్రాల కోసం పెట్టుబడి పెడితే భారీగా లాభాలు వస్తాయని ప్రజల్ని పిచ్చోళ్లను చేశారుఈ యాప్ నిర్వహకులు. అయితే ఇలాంటి యంత్రాలు ఉంటాయని.. వాటిని కొంటామని కూడా ఎక్కడా ఆ కంపెనీ ఎవరికీ చెప్పలేదు. అలాంటి పనులు కూడా చేయలేదు. ఇన్వెస్టర్ల దగ్గర నుంచి నిధులు సేకరించి దారి మళ్లించారు. ఈ కేసులో ఈడీ పూర్తి విచారణ జరిపి 76 చైనా సంస్థలకు సంబంధం ఉందని.. 299 మంది వ్యక్తులు ఈ స్కాంలో పాలు పంచుకున్నారని గుర్తించారు. వీరిలో చైనీస్ నేషనల్స్ దేశం పారిపోకుండా లుకౌట్ నోటీసులు జారీ చేశారు. అయితే అప్పటికే చాలా మంది దేశం దాటి పోయారన్న ఆరోపణలు ఉన్నాయి. అంటే ఈ యాప్ మంచిదని తమన్నా ప్రచారం చేసి డబ్బులు తీసుకున్నారు. అదొక్కటే ఆమెను ఈడీ విచారణ వరకూ తీసుకొచ్చింది.

# ఓ వైపు నేతలు... మరో వైపు కేసులు... జగన్ ను చుట్టుముడుతున్న సమస్యలు

**కడప, అక్టోబరు 19, పెన్ పవర్:** చంద్రబాబుకు కేంద్రంలో పరపతి పెరిగిందా?బిజెపి పెద్దలు ఆయనను విశ్వసిస్తున్నారా? భవిష్యత్ రాజకీయాల కోసం బాబు అవసరమని భావిస్తున్నారా? అందుకే ఎనలేని ప్రాధాన్యం ఇస్తున్నారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది.గత ఐదేళ్లుగా చంద్రబాబు గడ్డు పరిస్థితులను ఎదుర్కొన్నారు. గతంలో ఎన్డీఏ లో ఉండే చంద్రబాబు 2018లో బయటకు వచ్చారు. వస్తూ వస్తూ కాంగ్రెస్తో చేతులు కలిపారు. బిజెపికి వ్యతిరేకంగా గళం ఎత్తారు. కానీ 2019 ఎన్నికల్లో దారుణంగా ఓడిపోయారు. అప్పుడే ఆయనకు తత్వం బోధపడింది. జరిగిన నష్టం తెలిసి వచ్చింది. గత ఐదేళ్లుగా అనేక రకాల రాజకీయ పరిణామాలతో దాదాపు చంద్రబాబు పని అయిపోయినంత ప్రచారం సాగింది. జగన్ కు ఎనలేని ప్రాధాన్యమిస్తూ వచ్చిన బిజెపి పెద్దలు..చంద్రబాబును పట్టించుకోలేదు. అయితే గుణపాఠాలను నేర్చుకున్న చంద్రబాబు అదే బిజెపికి దగ్గరయ్యారు. అదే బిజెపితో పొత్తు పెట్టుకున్నారు. ఏపీలో అధికారంలోకి రాగలిగారు. కేంద్రంలో తన టిడిపి మద్దతుతో ఎన్డీఏ మూడోసారి అధికారానికి రావడానికి కారణమయ్యారు. అప్పటినుంచి చంద్రబాబుకు పరపతి పెరిగింది. గత అనుభవాల దృష్ట్యా కేంద్ర పెద్దలతో చంద్రబాబు సఖ్యతగా మెలుగుతున్నారు. ఈ క్రమంలో చంద్రబాబు రాజకీయ ఉన్నతికి కేంద్ర ప్రజలు కూడా అభయం ఇచ్చినట్లు ప్రచారం సాగుతోంది. ముఖ్యంగా తన రాజకీయ ప్రత్యర్థి జగన్ పతనాన్ని చంద్రబాబు కోరుకుంటున్నారు. అందుకు కేంద్ర పెద్దలు అభయం ఇచ్చినట్లు తెలుస్తోంది.అందుకే ఇప్పుడు చంద్రబాబు కేంద్ర పెద్దల జపం పఠిస్తున్నారు. అది ఏ సమావేశం అయినా ప్రధాని మోదీని పొగడ్తలతో ముంచెత్తుతున్నారు.గతవారం హర్యానా ఎన్నికల ఫలితాలు ప్రకటనకు ఒకరోజు ముందు చంద్రబాబు ఢిల్లీ వెళ్లారు. ప్రధాని మోదీ తో పాటు అమిత్ షాను కలిశారు. కీలక చర్చలు



జరిపారు. మోడీకి పూర్తిగా సంఘీభావం ప్రకటించారు. అమరావతి తో పాటు పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ క్రమంలో వారి మధ్య జగన్ చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. జగన్ ను రాజకీయంగా అణచివేసేందుకు కేంద్ర పెద్దల సాయాన్ని చంద్రబాబు కోరినట్లు సమాచారం. అందుకు కేంద్ర పెద్దలు సానుకూలంగా స్పందించినట్లు కూడా తెలుస్తోంది.ప్రస్తుతం వైసీపీ గడ్డు పరిస్థితుల్లో ఉంది. ఈ ఎన్నికల్లో ఆ పార్టీ ఓడిపోయిన తర్వాత చాలామంది గుడ్ బై చెప్పారు. వరుసగా నేతలు పార్టీని వీడుతున్నారు. ఇంకోవైపు కేసులు చుట్టుముడుతున్నాయి. చాలామంది వైసీపీ నేతలు అరెస్టులు కూడా జరిగాయి. మరికొన్ని పాత కేసులు తెరపైకి వస్తుండడంతో కీలక నేతలు సైతం భయపడుతున్నారు. ఈ క్రమంలో కేంద్రం కానీ చంద్రబాబుకు అభయం ఇస్తే కొన్ని కీలక కేసులు ముందడుగు పడే అవకాశం ఉంది. ముఖ్యంగా జగన్ పై ఉన్న అక్రమాస్తుల కేసుతో పాటు వివేకానంద రెడ్డి హత్య కేసు తెరపైకి వచ్చే అవకాశం ఉంది. తనను జైలు పాలు చేసిన జగన్ ను అంత ఈజీగా చంద్రబాబు వదలరు. ఈ విషయం జగన్ కు తెలియంది కాదు. రాష్ట్రంలో తనకున్న అధికారంతో పాటు కేంద్ర దర్యాప్తు సంస్థల ద్వారా జగన్ పై ఉక్కు పాదం మోపే అవకాశం ఉంది. పైగా నిన్ననే సీఎం చంద్రబాబుతో పాటు డిప్యూటీ సీఎం పవన్ హర్యానాలో ఎన్డీఏ పక్ష సమావేశంలో పాల్గొన్నారు. అక్కడ కూడా బిజెపితో పాటు భాగస్వామ్య పార్టీల బలోపేతానికి తమ వంతు సహకారం అందిస్తామని కేంద్ర పెద్దలు అభయం ఇచ్చారు. ఈ తరుణంలోనే వైసీపీలో ఒక రకమైన కలవరం ప్రారంభం అయ్యింది.


# టీచర్లకు వరుస గుడ్ న్యూస్ లు

**విజయవాడ, అక్టోబరు 19, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ టీచర్లకు ముఖ్యమైన గమనిక. ఎస్సీఈఆర్టీ (రాష్ట్ర విద్య పరిశోధన, శిక్షణ మండలి)లో డిప్యుటేషన్‌పై పనిచేసే పోస్టులకు దరఖాస్తు చేసేందుకు పురపాలక ఉపాధ్యాయులకు అవకాశం కల్పించింది. ఈ మేరకు పాఠశాల విద్యా శాఖ ఆదేశాలు జారీ చేసింది.ఈ పోస్టులకు సంబంధించి.. ప్రభుత్వ, జిల్లా పరిషత్తు పాఠశాలల్లోని వారికే మొదట అవకాశం కల్పించారు. ఇటు పురపాలక టీచర్లకూ డిప్యుటేషన్ ఇవ్వాలని విన్నవించడంతో.. ఈ మేరకు వారికి కూడా అనుమతి ఇచ్చారు. విద్యా శాఖ ఎస్సీఈఆర్టీలో 34 పోస్టులను డిప్యుటేషన్‌పై భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ ఇచ్చింది.ఆసక్తి ఉన్నవారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని విద్యాశాఖ సూచించింది.. ఈనెల 25లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తుల్ని సమర్పించాలి అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన దరఖాస్తుల్ని 28వ తేదీ నుంచి 30 వరకు పరిశీలన.. నవంబరు 4, 5వ తేదీల్లో సిబ్బందికి ఇంటర్వ్యూలు నిర్వహిస్తారు. అలాగే దరఖాస్తు చేసుకునేవారికి.. ఈ ఏడాది సెప్టెంబరు 28నాటికి 15 ఏళ్ల బోధన అనుభవం ఉండాలి. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకున్నవారికి, ఎంఫిల్, పీహెచ్‌డీ వారికి ప్రాధాన్యం ఉంటుంది.మరోవైపు నాలుగేళ్లుగా పెండింగ్‌లో ఉన్న కారుణ్య నియామకాలను వెంటనే చేపట్టాలని ఉపాధ్యాయ సంఘాలు ప్రభుత్వాన్ని కోరాయి. రాష్ట్రంలో కరోనా, సహజ మరణాలతో.. దాదాపు 3 వేల మంది ఉపాధ్యాయులు, ఉద్యోగులు చనిపోయారని గుర్తు చేశారు. అలాగే పంచాయతీరాజ్ శాఖలో కారుణ్య నియామకాలు అమలు చేయకపోవడంతో ఆయా కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయి అన్నారు. కారుణ్య నియామకాలకు సంబంధించి అర్హులైన కుటుంబ సభ్యుల్ని సింగిల్ టైమ్ సొల్యూషన్ కింద ఉద్యోగాలు కల్పించాలని కోరారు. ఈ మేరకు కేబినెట్‌లో చర్చించాలని కోరారు.. అలాగే 12వ పీఆర్సీ కమిషనర్ నియామకంతోపాటు 30 శాతం మధ్యంతర భృతి చెల్లించాలని, పెండింగ్ బకాయిలు విడుదల చేయాలని కూడా రిక్వెస్ట్ చేశారు.మరోవైపు ఎయిడెడ్ బోధన, బోధనేతర సిబ్బంది కుటుంబసభ్యులకు కారుణ్య నియామకాలు కల్పించాలని కూడా ప్రభుత్వాన్ని కోరారు.




రాష్ట్రవ్యాప్తంగా ప్రస్తుతం ఎయిడెడ్ బడుల్లో పనిచేస్తున్న 3,005 మందికి ఆరోగ్యకార్డులు ఇవ్వాలి అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వంలో విలీనమైన సిబ్బందికి పదోన్నతుల సర్వీస్ సమస్య పరిష్కరించాలని ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్ చేశారు. అంతేకాదు తెలుగు, హిందీ, సంస్కృతం, పీఈటీ ఉపాధ్యాయులకు పదోన్నతి కల్పించాలని కోరారు. విద్యార్థులు లేని బడుల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులను ప్రభుత్వ పాఠశాలల్లో శాశ్వతంగా సర్దుబాటు చేయాలని కూడా ప్రభుత్వాన్ని కోరారు. పంచాయతీరాజ్‌శాఖలో కారుణ్య నియామకాలకు సంబంధించి ఇటీవల పవన్ కళ్యాణ్ స్పందించారు. ఈ అంశాన్ని పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.. కారుణ్య నియామకాలను పూర్తి చేయాలని అధికారుల్ని ఆదేశించారు.

# ఇసుక వివాదాల్లో తమ్ముళ్లు



**శ్రీకాకుళం, అక్టోబరు 19, పెన్ పవర్:** శ్రీకాకుళంలో నడిరోడ్డుపై ఓ వ్యక్తిని కారులో నుంచి లాక్కొచ్చి కొందరు వ్యక్తులు చితక్కొట్టారు. ఏంటని ఆరా తీస్తే... కారు ర్యాష్‌గా డ్రైవ్ చేసి ముగ్గురు వ్యక్తులను గాయపరిచాడని చెప్పారు. కారు ఆపకుండా వచ్చేశాడని అన్నారు. ఇంతలో పోలీసులు వచ్చి ఆ కారు డ్రైవర్‌ను స్టేషన్‌కు తరలించారు. ఇదంతా విన్న వాళ్లకు, చూసిన వాళ్లకు ప్రమాదం, అనంతరం జరిగిన ఘటనగా అనుకుంటారు. అయితే కేసు మూలాల్లోకి వెళ్తే తప్ప అసలు కథ ఏంటో ఎవరికీ తెలియదు. దీని వెనుక ఇసుక వివాదం ఉందని చాలా మందికి అర్థం కాదు. శ్రీకాకుళం జిల్లాలో ఈ మధ్య కాలంలో పలు ప్రాంతాల్లో అక్రమంగా దాచి ఉంచిన ఇసుకను అధికారులు సీజ్ చేశారు ఇప్పుడు ఈ వివాదానికి ఈ ఇసుక సీజ్ కారణమనే వాదన బలంగా ఉంది. ఇసుక దందాలో టీడీపీ శ్రేణులే జోక్యం చేసుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. దీనిపై ఇప్పటికే ఆ పార్టీలోని వారే పరస్పరం ఫిర్యాదులు చేసుకుంటున్నారు. ఇప్పుడు ఆముదాలవలస ఇసుక పంచాయితీ ఎఫెక్ట్ శ్రీకాకుళం నడిరోడ్డుపై కనిపించింది. కారును ర్యాష్‌గా డ్రైవ్ చేశాడని ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి... ఇసుక అక్రమార్కులపై ఫిర్యాదు చేసిన సురేష్. ఆయన్నే బలగ సమీపంలో చితక బాదారు. వంశధార, నాగావళినదిలో అడ్డగోలుగా యంత్రాలతో ఇసుక తవ్వకాలు చేస్తున్న వ్యక్తులు అక్రమంగా నిల్వ చేస్తున్నారు. ఫలితంగా ఆమదాలవలస, నరసన్నపేట, పాతపట్నం, శ్రీకాకుళం పరిధిలో అక్రమంగా రీచ్‌లు వెలిశాయి. శ్రీకాకుళం రూరల్ మండలం రాగోలు, దూసి రోడ్డు, జెమ్స్ ఆసుపత్రి వెనుక ఇసుక నిల్వలపై ఫిర్యాదు అందుకున్న అధికారులు దాడులు చేశారు. వాటిని సీజ్ చేశారు. సురేష్ ఫిర్యాదుతోనే అధికారులు చర్యలు తీసుకున్నారు. అందుకే బుధవారం సనపల సురేష్‌పై దాడి జరిగిందని అంటున్నారు.ఇసుక దందా చేసే బ్యాచ్ సురేష్ కారును అడ్డగించి దాడికి యత్నించింది. వారి నుంచి తప్పించుకొనే ప్రయత్నంలో ముగ్గురిని గాయపరిచారు. దీంతో ఆగ్రహించిన వారంతా సురేష్ కారును వెంబడించి బలగ రోడ్డులో ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద పట్టుకొని దాడి చేశారు. కాలువలో పడేసి చితక్కొట్టారు. కారు అద్దాలు ధ్వంసం చేశారు. పోలీసులు చేరుకొని సురేష్‌ను అదుపులోకి తీసుకున్నారు. సురేష్‌ను పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లగా అక్కడ హైడ్రామా నడిచింది. తనను ఆసుపత్రికి తీసుకెళ్లడం లేదని సెల్ఫీ వీడియో విడుదల చేసిన సురేష్.. అక్రమ ఇసుక తవ్వకాలపై ఫిర్యాదు చేశాననే కూన రవికుమార్ అనుచరులు దాడి చేశారని ఆరోపించారు. రవి కుమార్ వల్ల ప్రాణహాని ఉందన్నారు. సీసీ ఫుటేజ్ చూసి తప్పుంటే శిక్షించాలని సూచించారు.సురేష్ నిర్లక్ష్యంగా కారు నడపడం వల్లే గాయాలపాలయ్యామని రిమ్స్‌లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులు చెబుతున్నారు. ఆముదావలస వైసీపీ నేతఅండతోసురేష్ సైకోలా ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు. ఈ వివాదంపై ఇరు వర్గాలు పోలీసులకు ఫిర్యాదు చేశారు.వివాదం ఎలా ఉన్నా... దీనికి బేస్ మాత్రం ఇసుక దందాయే అంటున్నారు జిల్లా ప్రజలు. గతంలో ఇసుక రుచి మరిగిన వర్గానికి ఇప్పుడు ఇసుక నుంచి డబ్బులు పిండుకుందాం అని చూసే వాళ్లకు మధ్య పోరుగా చెబుతున్నారు. అందుకే తమ్ముళ్లను కాస్త కంట్రోల్‌లో పెడితేనే ఇలాంటి వివాదలకు ఫుల్‌స్టాప్ పడుతుందని సలహా ఇస్తున్నారు.



## మీరు ఒత్తిడికి గురి అవుతున్నారా..?

# ఈ చిట్కాలు పాటిస్తే ఇట్టే బయటపడొచ్చు..!

ప్రస్తుత రోజుల్లో ఆఫీస్, ఫ్యామిలీ, ఫైనాన్షియల్ ప్రాబ్లమ్స్ వల్ల చాలా మంది ఒత్తిడికి గురి అవుతున్నారు. ఇంటా బయటా సమస్యల వల్ల ఒత్తిడికి లోనై కొందరు ప్రాణాలు వదిలేస్తుండగా.. మరి కొందరు టెన్షన్ల నుండి ఎలా బయటపడాలో తెలియక సతమతమవుతున్నారు. సాధారణ వ్యక్తులతో పోలిస్తే.. డయాబెటిస్, బీపీ వంటి వ్యాధులు ఉన్న వారిపై ఒత్తిడి మరింత ప్రభావం చూపిస్తోంది. ఒత్తిడి వల్ల టైప్ 1 డయాబెటిస్ రోగులు పూర్తిగా వేరే అనుభూతి చెందుతారు. ఎలాగంటే.. ప్రెజర్‌కు గురైనప్పుడు వీరి బ్లడ్ షుగర్ ఒక్కసారిగా పెరగడం లేదా తగ్గడం వంటివి జరుగుతాయి. ఇక, టైప్ 2 డయాబెటిస్ ఉన్న వ్యక్తులు మానసిక ఒత్తిడికి గురైనప్పుడు వారి రక్తంలో చక్కెర స్థాయి సాధారణంగా పెరుగుతుంది. ఈ క్రమంలో షుగర్ వ్యాధిగ్రస్తులు ఒత్తిడిని జయించేందుకు హెల్త్ ఎక్స్‌పర్ట్స్ కొన్ని సూచనలు చేస్తున్నారు. డైలీ వీటిని ఫాలో అవుతే ఒత్తిడి నుండి బయట పడి డయాబెటిస్‌ను కంట్రోల్ ఉంచుకుని హెల్తీగా ఉండొచ్చని చెబుతున్నారు.

అసలు ఒత్తిడిలో ఉన్నామని ఎలా గుర్తించాలి..?

తలనొప్పి, కండరాల నొప్పి, ఎక్కువ లేదా చాలా తక్కువగా నిద్రపోవడం, అలసట, చిరాకు, మనశ్శాంతగా లేకపోవడం, అందరికి దూరంగా ఉండాలనిపించడం, ఎక్కువ లేదా చాలా తక్కువగా తినడం, అతిగా మద్యపానం, ధూమపానం చేయడం వంటి లక్షణాలు మనలో కనిపిస్తే మనం ఒత్తిడిలోనవుతున్నామని అర్థం. దీని నుండి బయటపడాలంటే ఆరోగ్య నిపుణులు సూచనలు పాటిస్తే ఒత్తిడిని జయించవచ్చు.

**ఒత్తిడిని ఎలా నివారించాలి..?**

ఫస్ట్ మీరు ఒత్తిడికి కారణాన్ని తెలుసుకోండి. మీకు ఒత్తిడిగా అనిపించిన సమయంలో మీ బ్లడ్ షుగర్ ఒకసారి చెక్ చేసుకోండి. ఉదాహరణకు, చాలా మంది సోమవారం ఆఫీసులో చాలా ఒత్తిడికి గురవుతారు. మీ విషయంలో కూడా అదే జరిగితే.. ఆ రోజు మీ రక్తంలో చక్కెర స్థాయిలను ట్రాక్ చేయండి. అనంతరం ఒత్తిడికి గురి అవుతోన్న సరైన కారణం తెలుసుకోని ఆ సమయంలో దానిని నుండి బయటపడేందుకు ట్రై చేయండి. ఇలా కొన్ని రోజుల పాటు కంటిన్యూగా చేయడం ద్వారా బెటర్ రిజల్ట్స్ వస్తాయని హెల్త్ ఎక్స్ పర్ట్స్ సూచిస్తున్నారు.

ఒత్తిడిని సమర్థవంతంగా ఎదుర్కొవడానికి చిట్కాలు:

క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి
యోగా లేదా తాయ్ చి వంటి వ్యాయామాలు
ధ్యానం
కెఫిన్ తీసుకోవడం తగ్గించండి
స్నేహితులు, కుటుంబ సభ్యులతో మాట్లాడాలి
ఇష్టమైన ఆటలు ఆడటం, పాటలు పాడటం



# ఈ ఆహార పదార్థాలతో ఆరోగ్యం.. గ్లైసిమిక్ ఇండెక్స్ తక్కువ

## జీఐ తక్కువగా ఉన్న ఆహార పదార్థాలతో ఆరోగ్య ఫలితాలు

## వీటిని తీసుకోవడం వల్ల మధుమేహం, అనారోగ్యం నుంచి రక్షణ

## చిక్కుడు జాతి, క్వినోవా, నట్స్, బ్లూబెర్రీ, యుగర్ట్ మంచి ఎంపిక



గ్లైసిమిక్ ఇండెక్స్ ను (జీఐ) ఫుడ్ రేటింగ్ సిస్టమ్ గా చెబుతారు. ఆహార పదార్థాల్లో ఉండే కార్బోహైడ్రేట్స్ పరిమాణం ఆధారంగా వాటికి జీఐ రేటింగ్ ఇస్తారు. పదార్థాన్ని తీసుకున్న తర్వాత అందులోని కార్బోహైడ్రేట్స్ రక్తంలో గ్లూకోజ్ ను ఎంత మేర పెంచుతాయనేది దీని ఆధారంగా తెలుసుకోవచ్చు. అధిక గ్లైసిమిక్ ఇండెక్స్ ఉన్న పదార్థాలను తిన్నప్పుడు.. అధిక పరిమాణంలో గ్లూకోజ్ వేగంగా రక్తంలోకి విడుదల అవుతుంది. ఇలాంటి ఆహార పదార్థాలతో బ్లడ్ షుగర్ (డయాబెటిస్) ముప్పు ఏర్పడుతుంది. అంతేకాదు, మరెన్నో అనారోగ్యాలకు కూడా దారితీస్తుంది. తక్కువ జీఐ ఉన్నవి తీసుకోవడం వల్ల గ్లూకోజ్ రక్తంలోకి నిదానంగా విడుదల అవుతుంది. దీంతో శక్తి స్థిరంగా ఉంటుంది. బరువు పెరగరు. తక్కువ జీఐ ఉన్న పదార్థాలను తీసుకోవడం వల్ల మధుమేహం నుంచి రక్షణ కల్పించుకోవచ్చు.

- అన్నింటిలోకి క్వినోవా మంచి ఎంపిక అవుతుంది. ఇది కూడా మన బియ్యం, గోధుమ మాదిరి ఒక రకమైన ధాన్యం. అతి తక్కువ జీఐ ఉంటుంది. పైగా కావాల్సిన కనీస పోషకాలు లభిస్తాయి. బరువు, మధుమేహం పెరగకూడదని భావించే వారు దీన్ని రోజువారీ తీసుకోవచ్చు.
- చిక్కుడు జాతి గింజ ధాన్యాలు కూడా మంచి ఎంపిక అవుతాయి. పెసలు, రాజ్మా, బొబ్బర్లు, సోయా తదితర వాటిల్లో జీఐ చాలా తక్కువ. ఫైబర్ చాలా ఎక్కువ. శక్తి క్రమంగా విడుదల కావడంతోపాటు, విటమిన్లు, పోషకాలు వీటి నుంచి లభిస్తాయి.
- ఇక ఆకుకూరలు కూడా జీఐ తక్కువగా ఉన్నవే. పాలకూర, కాలే, బచ్చలి కూరను ఆహారంలో భాగం చేసుకోవాలి. వీటిల్లో మంచి పోషకాలు, యాంటీ ఆక్సిడెంట్లు లభిస్తాయి.
- నట్స్, సీడ్స్ ను కూడా తీసుకోవ చ్చు. బాదం గింజలు, వాల్ నట్, చియా సీడ్స్, ఫ్లాక్స్ సీడ్స్ లో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. పీచు, ప్రొటీన్ లభిస్తాయి.
- స్ట్రాబెర్రీ, బ్లూబెర్రీ కొంచెం ఖరీదైనవి. కానీ ఆర్థిక పరిస్థితులు అనుకూలిస్తే వీటిని కూడా తరచూ తీసుకోవడం మంచిది. వీటిల్లో యాంటీ ఆక్సిడెంట్లు, పీచు దండిగా ఉంటాయి. బ్లూబెర్రీ దీర్ఘారోగ్యానికి మంచి ఆహారమని ఎన్నో అధ్యయనాలు వెల్లడించాయి.
- పెరుగు, యుగర్ట్ ప్రాసెస్ వేరు. కనుక యుగర్ట్ తీసుకుంటే మంచి ఫలితాలు పొందొచ్చు. ఇందులో ప్రొటీన్ దండిగా ఉంటుంది. సాధారణ పెరుగుతో పోలిస్తే యుగర్ట్ లో జీఐ తక్కువ. ప్రోబయోటిక్స్ పుష్కలంగా లభిస్తుంది.
- చిలగడదుంపని చాలా మంది ఇష్టపడతారు. మన దగ్గర కాల్చుకుని లేదా ఉడకబెట్టుకొని తింటారు. సాంబారులో వేసుకుని తీసుకుంటారు. వీటితో పీచు, విటమిన్లు, మినరల్స్ లభిస్తాయి. వీటికి తోడు ముడి ధాన్యాలు, అవకాడోలోనూ జీఐ తక్కువ. స్కిన్ లెస్ చికెన్, టర్కీ, చేపలు, టోఫులోనూ ప్రొటీన్ ఉంటుంది. పైగా జీఐ తక్కువ.



# కొండెక్కిన చికెన్ ధర..

## రేటు ఎప్పుడు తగ్గుతుందనే ప్రశ్నకు చికెన్ వ్యాపారుల సమాధానం ఇదే!

## ఆదివారం కిలో స్కిన్ లెస్ చికెన్ ధర రూ. 290 - 310

## ఎండలతో కోళ్లు చనిపోతున్నాయన్న వ్యాపారులు

## పూర్తి స్థాయిలో వర్షాలు పడితే ధరలు సాధారణ స్థాయికి చేరుకుంటాయని వివరణ

హైదరాబాద్ లో చికెన్ ధరలు మండిపోతున్నాయి. వారం క్రితం స్కిన్ లెస్ చికెన్ కిలో ధర రూ. 240 నుంచి 260 మధ్యలో ఉండగా... లైవ్ కోడి రూ. 140 నుంచి 160 మధ్య ఉండేది. ఈ ఆదివారం కేజీ ధర ఏకంగా రూ. 100 నుంచి 120 వరకు పెరిగింది. స్కిన్ లెస్ చికెన్ హెూల్ సేల్ లో కిలో రూ. 290 నుంచి రూ. 310 వరకు అమ్మారు. రీటెయిల్ లో రూ. 320 నుంచి 340 వరకు కూడా విక్రయించారు. నాటుకోడి ధర కిలో రూ. 380 నుంచి 400 వరకు ఉంది.ఈ ధరలతో సామాన్యుడు షాక్ కు గురయ్యాడు. విపరీతంగా పెరిగిన ధరలతో చికెన్ అమ్మకాలు కూడా 40 శాతం వరకు పడిపోయినట్టు తెలుస్తోంది. మరోవైపు పెరిగిన ధరలపై చికెన్ వ్యాపారులు స్పందిస్తూ... పెరిగిన ఎండలతో కోళ్లు చనిపోతున్నాయని, కోళ్ల కొరత ఏర్పడటంతో ధరలు పెరిగాయని చెపుతున్నారు. మరో నాలుగు, ఐదు రోజుల వరకు ధరలు తగ్గకపోవచ్చని... వర్షాలు పూర్తి స్థాయిలో పడితే ధరలు సాధారణ స్థాయికి చేరుకుంటాయని తెలిపారు.

## అటుకుల ఉప్మా..

# ఆరోగ్యానికి సూపర్ రెసిపీ



అటుకలతో చేసిన ఉప్మా (పోహ) రుచిలోనే కాదు, పోషకాల్లోనూ మేటి అని చెబుతున్నారు ఫోర్టిస్ హాస్పిటల్ చీఫ్ డైటీషియన్ రుచికా జైన్. బ్రేక్ ఫాస్ట్ కింద అటుకుల ఉప్మాను తీసుకుంటూ ఉంటారు. దీనివల్ల ఆరోగ్యానికి ఎలాంటి ప్రయోజనాలు ఉన్నాయో జైన్ వివరించారు.

అటుకుల ఉప్మాని తినడం వల్ల తక్షణ శక్తి లభిస్తుంది. విటమిన్ బీ లోపం కూడా భర్తీ అవుతుంది. ఇందులో లాక్టోజ్ ఉండదు. గ్లూటెన్ కూడా ఉండదు. ఫ్యాట్ కూడా పెద్దగా ఉండదు. పొట్టపై భారం పడదు. తేలిగ్గా అరుగుతుంది. టైఫాయిడ్, హెపటైటిస్, ఇరిటబుల్ బవెల్ సింద్రోమ్ సమస్యలతో బాధపడుతున్న వారికి సైతం పోహాను సూచిస్తామని జైన్ వెల్లడించారు. ఇందులో 4.6 శాతం ఐరన్ ఉంటుంది. అటుకులను తయారు చేసే క్రమంలో మెషిన్ల నుంచి వెళ్లడం వల్ల ఐరన్ తోడవుతుంది. కనుక ఐరన్ లోపం ఉన్న వారికి అనుకూలమైన రెసిపీ. సాధారణంగా మన శరీరం ఐరన్ ను తగినంత గ్రహించాలంటే విటమిన్ సీని కూడా ఉండాలి. కనుక అటుకుల ఉప్మాలో నిమ్మరసం కలుపుకోవాలి. దీంతో అటుకుల్లో ఉన్న ఐరన్ మన శరీరానికి పూర్తిగా అందుతుంది. అటుకుల్లో 70 శాతం కార్బోహైడ్రేట్లు ఉంటాయి కనుక తక్షణమే శక్తి లభిస్తుంది. అటుకుల్లో ప్రోబయాటిక్ కూడా ఉంటుంది.

ఇక అటుకుల ఉప్మాలో వేసే పల్లీలు, కరివేపాకు, ఉల్లిగడ్డ అన్నీ కూడా ఆరోగ్యానికి మంచి చేసేవే.

# చెన్నై మెట్రోలో డ్రైవర్ లేకుండా నడిచే రైళ్లు!.. మరి ఎలా నడుస్తాయి

%చెన్నై మెట్రో రికార్డు సృష్టించబోతోంది. త్వరలో డ్రైవర్ లెస్ ట్రైన్లు చెన్నై మెట్రోలో పట్టాలెక్కనున్నాయి. ఇందులో భాగంగా 36 డ్రైవర్ లెస్ ట్రైన్లు చెన్నైకి చేరనున్నాయి. ఫ్రెంచ్ రైళ్ల తయారీ దారు సంస్థ అల్‌స్టన్ ఈ ట్రైన్లు తయారు చేస్తుంది. ఈ రైళ్లను మెట్రోపోలిస్ అని పిలుస్తారు. ఈ ట్రైన్లు రెండేసి బోగీలను కలిగి ఉంటాయి. చెన్నైలోని పూనమెల్లి బైపాస్ నుంచి లైట్ హౌజ్ వరకు మొత్తం 26 కిలోమీటర్లు క్యారిడార్ లో ఈ రైళ్లను నడుపనున్నాయి. ఈ ట్రైన్లు ఆటోమేటిక్ ట్రైన్ ఆపరేషన్ సిస్టమ్ తో నడుస్తాయని తయారీ సంస్థ ఆల్ స్టన్ ప్రతినిధులు చెబుతున్నారు. ఇది పూర్తి డ్రైవర్ లేకుండా నడిచే రైలు.. అందుకు అనుగుణంగా టెక్నాలజీని వినియోగించినట్లు తెలిపారు.

**డ్రైవర్ లేకుండా ఎలా నడుస్తుందంటే...**

రైల్లు కచ్చితంగా డ్రైవర్ లేకుండా నడిచే రైళ్లు.. అయితే పూర్తి మానవ ప్రమేయం లేకుండా నడిచేవి కావు. వీటిని కంట్రోల్ సెంటర్ నుంచి అపరేట్ చేస్తారు. ఇది కంట్రోల్ సెంటర్ లోని ఆపరేటర్ల పర్యవేక్షణలో నడుస్తుంది. ప్రయాణికులతో ఆపరేటర్ మాట్లడటానికి , ఆదేశాలు జారీ చేయడానికి మెట్రో ఇంటర్ కామ్ సిస్టమ్ లను వినియోగిస్తారు.

# పోలీస్ అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివి

**పోలీసు అమరవీరుల స్మారక దినోత్సవం**

**శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా ప్రాణాలను అర్పించిన పోలీసులకు ఘన నివాళులు**




శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు అను నిత్యం పోరాడుతున్నారు. మనం ప్రశాంతంగా ఉండగలుగుతున్నామంటే అది పోలీసులు అప్రమత్తంగా ఉండడం వల్లే. ఉగ్రవాదం, తీవ్రవాదం, అసాంఘిక శక్తుల నుంచి ప్రజలను కాపాడేందుకు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహిస్తున్నారు. అందుకే పోలీస్ శాఖకు ప్రత్యేక గుర్తింపు వచ్చింది. సంఘవ్యతిరేక శక్తులతో పోరాడుతూ కొందరు పోలీసులు అసువులు బాసారు. అలాంటి అమరుల త్యాగాలు మరువలేనివి. వారిని స్మరించుకునేందుకు ప్రతి సంవత్సరం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం ( పోలీస్ ఫ్లాగ్ డే) నిర్వహిస్తున్నారు. అక్టోబర్ 21వ తేదీ పోలీసు శాఖలో అత్యంత ప్రాముఖ్యత సంతరించుకున్న దినం. భారత చైనా సరిహద్దులోని లడక్ ప్రాంతంలో గల హాట్ స్ప్రింగ్స్ అనే ప్రదేశంలో 1959 అక్టోబర్ 21న చైనా సైనికులు దాడి చేసిన సంఘటనలో 10 మంది సిఆర్పిఎఫ్ జవాన్లు నేలకొరిగారు. అప్పటి నుంచి వారిని స్మరించుకుంటూ ప్రతి యేటా అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల స్మారక దినంగా జరుపు కుంటూరు .విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసులను స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం పోలీసు శాఖ పోలీసు అమరవీరుల దినోత్సవాన్ని జరుపు కోవడం ఆనవాయితీగా వస్తుంది. విధి నిర్వహణలో తమ ప్రాణాలను పణంగా పెట్టి అమరులైన వారికి యావత్ పోలీసు శాఖ ఘనంగా నివాళులు అర్పించి, వారి ఆశయ సాధన కోసం పని చేస్తామని ప్రతిన భూనడానికి పోలీసుల అమరవీరుల దినోత్సవం వేదికగా నిలుస్తోంది. పోలీసు అమరవీరుల దినోత్సవ అవిర్భవం ఇలా: పోలీసు అమరవీరుల సంస్మరణ దినం ప్రతి సంవత్సరం అక్టోబరు 21న జరుపుకుంటారు. భారత్–చైనా సరిహద్దుల్లోని ఆక్సయ్ చిన్ ప్రాంతంలో 16 వేల అడుగుల ఎత్తున రక్తం గడ్డకట్టే మంచు పర్వతాల మధ్యన ఉన్న వేడి నీటిబుగ్గ (హాట్ స్ప్రింగ్స్) అమర జవానుల త్యాగాలకు ప్రతీకగా మన మధ్య నిలిచి ఉంది. దేశవ్యాప్తంగా విధినిర్వహణలో అసువులుబాసిన పోలీసులను స్మరిస్తూ, ప్రతి ఏడాది అక్టోబరు 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినం గా పాటించడం ఈ పవిత్ర స్థలం నుంచే ఆరంభమైంది. మిలటరీ ఎత్తుగడలకు చైనా సరిహద్దులోని భారత భూభాలైన లడక్, సియాచిన్ ప్రాంతాలు కీలకమైనవి. సరిహద్దు భద్రతాదళం, ఇండో–టిబెటన్ బోర్డర్ పోలీస్ వంటి ప్రత్యేక భద్రతాదళాలు ఏర్పడక ముందు సరిహద్దులను రక్షించే మహత్తర బాధ్యతను కేంద్ర రిజర్వు పోలీస్ ఫోర్స్ (సిఆర్పిఎఫ్) బలగాలు నిర్వర్తించేవి. 1959 అక్టోబర్ 21న డీఎస్పీ కరమ్ సింగ్ నేతృత్వంలో పంజాబ్ కు చెందిన 21 మంది సభ్యుల బృందం సరిహద్దుల్లో విధులు నిర్వర్తిస్తుండగా, చైనా రక్షణ బలగాలు సియాచిన్ భూభాగాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నించడంతో సీఆర్పీఎఫ్ దళం హాట్ స్ప్రింగ్స్ ప్రాంతంలో దీటుగా ఎదురొడ్డి పోరాడింది. ఆ పోరాటంలో పది మంది భారత జవాన్లు ప్రాణాలను కోల్పోయారు. హాట్ స్ప్రింగ్స్ అంటే వేడి నీటిబుగ్గ అని అర్థం. కానీ భారత జవాన్ల రక్తంతో తడిచిన హాట్ స్ప్రింగ్స్ నెత్తుటి బుగ్గగా మారి పవిత్రస్థలంగా రూపు దిద్దుకుంది. ప్రతి ఏడాదీ అన్ని రాష్ట్రాల పోలీసులతో కూడిన బృందం ఈ పవిత్ర స్థలాన్ని సందర్శించి నివాళులు అర్పించడం ఆనవాయితీ. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా.. పోలీసులు త్యాగాలు విధి నిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాలు మరువలేము, వారిని స్మరించుకోవడం అందరి బాధ్యతనేర పరిశోధన, ప్రజల సంరక్షణలో పోలీసుల సేవలు అజరామమంమన కళ్ల ముందు నిత్యం ఏ కష్టం కలిగినా ముందుగా గుర్తొచ్చేది పోలీసు, ఖాళీ డ్రస్ ఖరుకుదనం ఉన్న వెనుకాల ఉన్నది మనిషే కాబట్టి వారందరికీ మర్యాద, గౌరవం, విలువ ఇవ్వాల్సిన అవసరం ఉంది. నిత్యం పోలీసులు చేస్తున్న పోరాటాలు, వీరోచిత సాహస చర్యలను మనం చూస్తున్నాం వీరందరూ తమ కుటుంబాన్ని, వ్యక్తిగత జీవితాలను త్యాగం చేసి దేశంలోని కోట్లాది మంది ప్రజల కోసం ఉద్యోగ నిర్వహణలో జీవితాలు అంకితం చేసిన వారందరికీ పాదాభివందనం.

# సజ్జల వర్సెస్ సాయిరెడ్డి




**విజయవాడ, అక్టోబరు 19, పెన్ పవర్:** పాలిటిక్స్‌లో శాశ్వత మిత్రులు.. శాశ్వత శత్రువులంటూ ఉండరు. ఒకప్పుడు నెంబర్ టూ స్థానంలో ఉండే వ్యక్తిని.. దాదాపు కనుమరుగు చేశారంటూ చెప్పుకునే నేత.. ఇప్పుడు ఇరకాటంలో ఉన్నారట. దీంతో అతని ప్రత్యర్థులు హ్యాపీ మూడ్‌లో ఉన్నారనే వార్తలు గుప్పుమంటున్నాయిఅధికారం ఎప్పటికీ శాశ్వతం కాదు. ఎంతటివారికైనా ఇది వర్తిస్తుంది. వైసీపీ హయాంలో అన్నీ తానై వ్యవహరించిన సజ్జల రామకృష్ణారెడ్డి.. ప్రస్తుతం వరుస వివాదాల్లో చిక్కుకుంటున్నారు. గత ప్రభుత్వంలో సకలశాఖా మంత్రిగా వ్యవహరించిన సజ్జల.. పార్టీలో కొందరని ఎదగకుండా తొక్కేశారట. అదీ.. సొంత పార్టీలో చెందిన నేతను. దీంతో సదరు వ్యక్తి నాడు ఇబ్బంది పడినా.. ప్రస్తుతం వివాదాల్లో ఉన్న సజ్జలను చూసి.. ఆ వర్గం నేతలు ఆనందం వ్యక్తం చేస్తున్నారట. ఇంతకీ ఎవరా నేత అనే కదా మీ క్వశ్చన్. అదేనండీ.. విజయసాయిరెడ్డి అట. జగన్ తర్వాత రెండో స్థానంలో ఉండి.. ఒకప్పుడు చక్రం తిప్పన సాయిరెడ్డి.. తర్వాత కాలంలో కాస్త ఇబ్బందిపడ్డారట. ప్రస్తుతం సీన్ రివర్స్ కావటంతో.. సాయిరెడ్డి వర్గీయులు హ్యాపీ మూడ్‌లో ఉన్నారనే వార్తలు చక్కెర్లు కొడుతున్నాయివైసీపీ హయాంలో సజ్జల రామకృష్ణారెడ్డి.. అన్ని కార్యక్రమాలనూ చక్కబెట్టారు. ఓ రకంగా చెప్పాలంటే నాటి సీఎం జగన్ తర్వాత అన్నీ ఆయనే అన్నట్లుగా పాలన సాగింది. కాలం ఎప్పుడూ ఒకేలా ఉండదు. ప్రస్తుతం ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడింది. దీంతో.. సజ్జల వరుస వివాదాల్లో ఇరుక్కుంటున్నారు. నిజం చెప్పాలంటూ ప్రతి వివాదంలోనూ సజ్జల పేరు మార్మోగుతోంది. చివరికి?హీరోయిన్ జెత్వానీ కేసులలోనూ సజ్జల రామకృష్ణారెడ్డిపై ఆరోపణలు వచ్చాయి. ఆయనే వెనకుండి అన్నీ నడిపించారట. మరోవైపు తెలుగుదేశం కేంద్ర కార్యాలయంపై జరిగిన దాడి ఘటనలోనూ సజ్జల పేరు రావటంతో నాడు చక్రం తిప్పిన నేత కాస్తా.. చక్రవ్యూహంలో చిక్కుకున్నారనేది పొలిటికల్ టాక్.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత ప్రభుత్వంలో జరిగిన స్కాములపై విచారణ చేస్తుంటే.. అన్నింటిలోనూ సజ్జల పాత్ర కనిపిస్తోందట. ఏ వివాదాన్ని వెతికినా ఆయన పేరే రావటంతో వైసీపీ శ్రేణులే ముక్కున వేలేసుకుంటున్నారట. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అన్ని స్కాముల్లోనూ.. వైసీపీ అధినేత జగన్‌తో పాటు సజ్జల పేరు తెరపైకి రావటంతో ఓహో ఇంత జరిగిందా అని జనాలు చర్చించుకుంటున్నారు. అధికారంలో ఉండగా సజ్జల రామకృష్ణారెడ్డి.. అన్నీ తానై వ్యవహరించారు. ఓ రకంగా చెప్పాలంటే పెత్తనం చెలాయించారు. జగన్ చుట్టూ కోటరీని ఏర్పాటు చేసి.. అంతకు ముందు జగన్‌కు సన్నిహితంగా ఉన్న వారిని కూడా దూరం చేసేశారట. పార్టీ స్థాపించక ముందు నుంచి జగన్ వెంట ఉన్న విజయసాయిరెడ్డిని కూడా తొక్కేసి అధికారమంతా తన చేతుల మీదుగా నడిపించారని సొంత పార్టీ నేతలే చెప్పుకుంటున్నారట. ఓ రకంగా సజ్జల తీరు వల్లే పార్టీ ఓటమి చెందిందనే వార్తలు కూడా బలంగా వినిపిస్తున్నాయి.మొదట్నుంచీ విజయసాయిరెడ్డి.. జూ కుటుంబానికి విధేయుడిగా ఉండేవారట. గతంలో జగన్ తోపాటు కేసులు ఎధుర్కుని జైలుకు కూడా వెళ్లారు. నాడు జగన్ తర్వాత స్థానం ఎవరు అంటే.. విజయసాయిరెడ్డి పేరే వినిపించేదట. తర్వాతకాలంలో సజ్జల ఎంట్రీతో సీన్ పూర్తిగా మారిపోయిందని రాజకీయవర్గాలే చెబుతున్నాయి. నంబర్ టూ స్థానం కోసం అప్పటివరకూ ఉన్న విజయసాయిరెడ్డిని.. జగన్‌కు దూరం చేశారని.. ఇందులో సజ్జల రామకృష్ణారెడ్డిదే కీలకపాత్రనే వార్తలు వినిపిస్తున్నాయి. విజయసాయిరెడ్డిపై వచ్చిన అనేక ఆరోపణలకు సజ్జలే కారణమని ఆయన ప్రోద్భలంతోనే అన్నీ క్రియేట్ అయ్యాయని చర్చ కూడా సాగిందట. ఈ నేపథ్యంలో విజయసాయిరెడ్డి.. కొంతకాలంగా పార్టీలో క్రియాశీలకంగా లేకుండా పోయారనే వార్తలు వినిపించాయి. ముఖ్యంగా సాయిరెడ్డిని ఉత్తరాంధ్ర ఇన్‌ఛార్జ్‌గా తప్పించడంలో సజ్జల పాత్ర ఉందని సొంత పార్టీలోనే చర్చించుకున్నారట.ఒకప్పుడు ఉత్తరాంధ్రకు చెందిన పార్టీ వ్యవహారాలను దగ్గరుండి చూసుకునే విజయసాయిరెడ్డిని.. తొలుత అమరావతికి రప్పించటం సహా గత ఎన్నికల్లో నెల్లూరు నుంచి పోటీ చేయించటంతోనూ సజ్జల పాత్ర ఉందట. దీంతో ఆనాడు తమ నేతను తొక్కేసిన సజ్జల రామకృష్ణారెడ్డి.. ఇప్పుడు.. వరుస వివాదాల్లో చిక్కుకోవటంతో సాయిరెడ్డి వర్గీయులు పండుగ చేసుకుంటున్నారని టాక్ నడుస్తోంది. ఓ రకంగా చెప్పాలంటూ సజ్జలకు తిక్కకుదిరరందని.. సాయిరెడ్డి అనుచరులు చెప్పుకుంటున్నారట.

# విశాఖలో భరత్ ఆధిపత్యం.... గంటాకు చెక్ పెట్టే యత్నం



**విశాఖపట్టణం, అక్టోబరు 19, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ లో విశాఖ నగరానికి ఓ ప్రత్యేక స్థానం ఉంది. రాష్ట్రంలో అభివృద్ధి చెందిన అతిపెద్ద మహా నగరంగా గుర్తింపు పొందింది. వైసీపీ ప్రభుత్వ హయాంలో జిల్లాల పునర్విభజన జరిగినప్పుడు విశాఖ లోక్‌సభ సెగ్మెంట్ పరిధిలోని 7 అసెంబ్లీ అసెంబ్లీ సెగ్మెంట్లతో ప్రత్యేక జిల్లాగా ఏర్పాటైంది. ఆ సాగర తీర నగరాన్ని ఎగ్జిక్యూటివ్ కేపిటల్‌గా ప్రకటించిన జగన్.. మరో సారి అధికారంలోకి వస్తే అక్కడ నుంచి పాలన సాగించాలని భావించారు. అక్కడ నివాసానికి రుషికొండపై అధునాత ప్యాలెస్ కూడా కట్టుకున్నారు. అయితే వైసీపీ ఆశలు గల్లంతై కూటమి అద్భుత విజయం సాధించింది. విశాఖ ఎంపీ సీటు సహా ఎమ్మెల్యేలుగా కూడా కూటమి అభ్యర్థులే విజయం సాధించారు.అలాంటి విశాఖపట్నం జిల్లాకు మంత్రి పదవి దక్కకపోవడం చర్యనీయాంశంగా మారింది. కూటమి ప్రభుత్వ ఏర్పాటు సమయంలో విశాఖ జిల్లా నుంచి సీనియర్ ఎమ్మెల్యేల పేర్లు ఫోకస్ అయినప్పటికీ.. ఎవరికీ కేబినెట్ బెర్త్ దక్కలేదు. టీడీపీ, జనసేన, బీజేపీ ఎమ్మెల్యేలు అక్కడ నుంచి విజయం సాధించారు .. వారెవరెరికీ మంత్రి పదవులు దక్కకపోవడంతో విశాఖపట్నం ఎంపీగా గెలిచిన మతుకుమిల్లి భరత్ ఇప్పుడు కూటమి సర్కారులో హైలెట్ అవుతూ అందరికీ అందుబాటులో ఉండటం ప్రాధాన్యత సంతరించుకుంది.ఎంపీ భరత్ సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణకు స్వయానా అల్లుడు. బాలయ్య చిన్న కుమార్తె తెజస్వినిని భరత్ వివాహం చేసుకున్నారు. అలా ఏపీ మంత్రి నారా లోకేష్‌కి తోడల్లుడు అయ్యారు. నారా లోకేష్ తోడల్లుడు అంటే ఇక చంద్రబాబుతో ఎలాంటి బంధుత్వమో చెప్పనవసరం. విశాఖ ఎంపీగా భరత్‌కు మామ బాలకృష్ణ, సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌ల అండదండలు ఎలాగో ఉన్నాయి. మరోవైపు మాజీ ఎంపీ ఎంవీవీఎస్ మూర్తి మనుమడిగా రాజకీయ నేపథ్యం ఉన్న భరత్ గీతం విద్యాసంస్థల అధినేతగా అధినేతగా అందరికీ సుపరిచుతులే. అదీకాక పొలిటికల్‌గా యాక్టివ్‌గా ఉంటారు. 2019 ఎన్నికల్లో స్వల్ప తేడాతో పరాజయం పాలైన ఆయన అప్పటి నుంచి అన్ని వర్గాలకు అందుబాటులో ఉంటూ మొన్నటి ఎన్నికల్లో 5 లక్షల పైచిలుకు రికార్డ్ మెజార్టీతో ఎంపీగా గెలిచారు.దాంతో సహజంగానే భరత్ విశాఖ జిల్లా టీడీపీకి పెద్దదిక్కుగా మారారు. రాష్ట్రంలోనే 95 వేల ఓట్ల భారీ మెజారిటీతో గెలిచిన గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుకు మంత్రి పదవి దక్కుతుందని భావించినా సమీకరణలు కలిసి రాలేదు. దాంతో ఆయన్ని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ప్రకటించారు. రాష్ట్ర వ్యవహారాలకు పరిమితం అవ్వడంతో భరత్‌కు స్థానికంగా ప్రాధాన్యత పెరుగుతుంది. ఇక రాష్ట్రంలోనే రెండో అత్యధిక మెజార్టీ సాధించిన భీమిలి ఎమ్మెల్యే , మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావుకు పదవుల కోసం పార్టీ మారతారన్న పేరుంది. అదీకాక ఆయన వియ్యంకుడు నారాయణకు మంత్రి పదవి దక్కిడం కూడా గంటాకు ఛాన్స్ లేకుండా చేసిందంట.ఈ సారి మంత్రి వర్గ కూర్పులో చంద్రబాబు పార్టీ భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని సీనియర్లకు పెద్దగా ప్రాధాన్యత ఇవ్వలేదు .. కనీసం మరో 15 ఏళ్లు రాజకీయం చేయగల నేతలకే ఎక్కువగా పదవులు కట్టబెట్టారు. అందుకే విశాఖ నుంచి వరుసగా గెలుస్తున్న ఎమ్మెల్యేలను కూడా పక్కన పెట్టారు. ఆ క్రమంలో సీనియర్లలో ఒకింత అసంతృప్తి కనిపిస్తున్నప్పటికీ జిల్లాలో భరత్ చూపిస్తున్న చొరవ పార్టీ శ్రేణులను ఆశ్చర్యపరుస్తోందంట. విశాఖ పార్లమెంటు నియోజకవర్గం లో ఎలాంటి కార్యక్రమం జరిగినా అందరూ భరత్‌కే ప్రయారిటీ ఇస్తున్నారట. అది ఒకరిద్దరు ఎమ్మెల్యేలకు మింగుడు పడటం లేదంటున్నారు. ఆ క్రమంలో విశాఖ టీడీపీలో భరత్ సూపర్ పవర్‌గా మారుతున్నారన్న టాక్ వినిపిస్తుంది. నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు నిర్వహించే చాలా కార్యక్రమాల్లో కూడ భరత్ చొరవగా పాల్గొంటున్నారు. అయితే గంటా శ్రీనివాసరావు తన నియోజకవర్గంలో అన్ని కార్యక్రమాలలో తానే స్వయంగా చేసేసుకుంటున్నారు. ఎంపీ హాజరయ్యే ఏ కార్యక్రమానికి దాదాపుగా గంటా శ్రీనివాసరావు హాజరు కాకపోవడం చర్చనీయాంశంగా మారింది. రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడిగా ఉన్న పల్లా శ్రీనివాసరావు ఎంపీ కార్యక్రమంలో పాల్గొంటే మాత్రం గంటా శ్రీనివాసరావు అటువైపు ఓ చూపు చూస్తున్నారు. లేకపోతే గంట ఎంపీ భరత్ కార్యక్రమాలను దాదాపుగా బాయికాట్ చేస్తున్నట్లే కనిపిస్తుంది.వైజాగ్ జిల్లాలో ఉన్న ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యేలు నాయకులు సహకరించినా, సహకరించకపోయినా భరత్ మాత్రం అందరికీ అందుబాటులో ఉంటూ ఎంపీగా తన పని తాను చేసుకుపోతున్నారు. పార్టీ బలాన్ని కాపాడుకుంటూనే, అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి సారిస్తూ అందర్నీ ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. విశాఖలో భరత్‌ను హైలెట్ చేయడానికే జిల్లాలో ఎవరికీ మంత్రి పదవి ఇవ్వలేదన్న ప్రచారానికి చెక్ పెట్టేలా వ్యవహరిస్తున్నారు. మరి ఆయన ఎంపీగా గెలిచి 4 నెలలే అవుతుంది. మున్ముందు ఆయన స్పీడ్ ఎలా ఉంటుందో.. పార్టీలో ఎంత కీలకంగా తయారవుతారో చూడాలి.

## బీసీలకు రక్షణ కోసం చట్టం

**విజయవాడ, అక్టోబరు 19, పెన్ పవర్:** పరిపాలన ప్రజల్ని మెప్పించేలా చేయగలిగితే మళ్లీ మళ్లీ ఓటు వేయడానికి ఆసక్తి చూపుతారు. ప్రజాస్వామ్య రాజకీయంలో ఇది మొదటి సూక్తి. మరి ఐదేళ్ల పాలనలో ప్రజల్ని మెప్పించడం సాధ్యమేనా అంటే కష్టమే కానీ అసాధ్యం కాదని చాలా సార్లు ప్రభుత్వాలకు కంటిన్యూటీ ఇచ్చి ప్రజలు నిరూపించారు. కానీ మారుతున్న పరిస్థితుల్లో ప్రజల్ని సంతృప్తి పరిచేలా పాలన సాగించడం అంత తేలిక కాదు. అదే సమయంలో వారి మనసులో ఆశల్ని, ఆకాంక్షల్ని కనిపెట్టగలిగితే పెద్ద కష్టమేం కాదు. ఏపీలో తిరుగులేని మెజార్టీతో అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ కూటమి వివిధ వర్గాల్లో ఉన్న ఆశల్ని తీర్చేందుకు ప్రయత్నిస్తోంది. అందులో భాగంగా బీసీ వర్గాల కోసం ప్రత్యేకంగా రక్షణ చట్టం తేవాలని నిర్ణయించుకుంది. ఎస్సీ, ఎస్టీలకు రక్షణ కోసం ప్రత్యేకంగా అట్రాసిటీస్ చట్టం ఉంది. వారిని కులం పేరుతో పిలిచినా నేరమే. అయితే బీసీల్లోనూ కొన్ని కులాలు తీవ్రమైన వివక్షను ఎదుర్కొంటున్నాయి. కొన్ని కులాలు తమను ఎస్సీల్లో చేర్చాలని కూడా డిమాండ్ చేస్తున్నాయి. ఈ రిజర్వేషన్ల వ్యవహారం పక్కన పెడితే కులం కారణంగా తమపై వివక్ష చూపే వారు.. వేధింపులకు గురి చేసేవారు కూడా ఉండటంతో తమకు కూడా ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ లాంటి చట్టం ఉండాలన్న భావన వారిలో ఉంది. వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో బీసీలపై ఘోరమైన దాడులు జరిగాయని టీడీపీ ఆరోపించింది. రేపల్లెలో అమర్నాథ్ గౌడ్ అనే పిల్లవాడి దగ్గర నుంచి ప్రొద్దుటూరులో నందం సుబ్బయ్య అనే నేత వరకూ అనేక మందిని దారుణంగా చంపేశారని టీడీపీ ప్రకటించింది. అదే సమయంలో వందల కుటుంబాల ఆస్తులు లాక్కున్నారని ఫిర్యాదులు వస్తున్నాయి. బీసీలపై వరుసగా జరుగుతున్న దాడులు, వారిపై పెరుగుతున్న వివక్ష, సమాజంలో వారు పెరగకుండా చేస్తున్న అంశాలను నిరోధించేందుకు టీడీపీ బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం తెస్తామని హామీ ఇచ్చింది. ఎన్నికల మేనిఫెస్టోలనూ పెట్టి ఈ మేరకు విస్తృత ప్రచారం చేసింది. అధికారంలోకి రావడంతో ఇప్పుడు ఆ చట్టాన్ని తెచ్చేందుకు కసరత్తు ప్రారంభించింది. బీసీ రక్షణ చట్టం విధివిధానాలపై ఎనిమిది మంది మంత్రులతో సబ్ కమిటీని నియమించారు. కులపరంగా, వ్యక్తిగతంగా దూషించినప్పుడు చర్యలు తీసుకునేలా చట్టం రూపొందించనున్నారు. బీసీ చట్టం రూప కల్పనలో న్యాయ నిపుణులు, రాష్ట్ర న్యాయ శాఖ కార్యదర్శి సలహాలు, సూచనలు తీసుకోనున్నారు. ఏపీలో అమలు చేయబోయే బీసీ రక్షణ చట్టం దేశంలోనే తొలిసారి అవుతుంది. తెలుగుదేశం పార్టీ ఏర్పాటు నుంచి బీసీ వర్గాల్లో అత్యధికం తెలుగుదేశం పార్టీకి మద్దతు దారులుగా ఉన్నారు. వారి కోసం ఆ పార్టీ అనేక కార్యక్రమాలు చేపట్టింది. ఇప్పుడు బీసీ రక్షణ చట్టం ద్వారా మరో బెంచ్ మార్క్ బీసీ సంక్షేమాన్ని చూపించాలని అనుకుంటున్నారు. దీని వల్ల బీసీలు తెలుగుదేశం పార్టీకి మరింత బలమైన మద్దతు దారులుగా మారుతారని.. భవిష్యత్‌లో తిరుగు ఉండదని అంచనా వేస్తున్నారు. ఆ చట్టం వల్ల బీసీలు వివక్షకు గురి కావడం ఆగిపోతే.. వారు నిజంగానే టీడీపీపై మరింత కాలం ఆదరాభిమానాలు చూపించే అవకాశం ఉంది.

## జనవరి నుంచి తల్లి వందనం



**నెల్లూరు, అక్టోబరు 19, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్‌లో ఆర్థిక పరిస్థితులు క్రమంగా కొలిక్కి వస్తున్న వేళ ఎన్నికల హామీలను అమలు చేసే దిశగా ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఎన్నికల ప్రచారంలో చెప్పినట్టుగా ఇప్పటికే డీఎస్సీ ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చింది. సామాజిక పింఛన్లు కూడా వెయ్యి రూపాయలు పెంచి అందిస్తోంది. ఇప్పుడు మరో పథకాన్ని ప్రజలకు అందించేందుకు రెడీ అవుతోంది. సూపర్ సిక్స్ పేరుతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. అందులో కీలకమైన హామీ తల్లికి వందనం. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు దీన్ని అమ్మ ఒడి పేరుతో అందించింది. దానికి కూటమి ప్రభుత్వం పేరు మార్చి తల్లికి వందనం పేరుతో అమలు చేయనున్నారు. ఈ పథకం కింద చదువుకునే ప్రతి విద్యార్థి తల్లి ఖాతాలో ఏడాదికి 15 వేల రూపాయలు వేయనున్నారు. విద్యాసంవత్సరం జూన్‌లో ప్రారంభమైంది. ప్రభుత్వం కూడా అదే నెలలో కొలువు దీరింది. అన్ని సర్దుకొని పథకాలు అమలు చేయడానికి ఇంత టైం పట్టింది. ఆర్థికంగా వ్యవస్థలు అస్తవ్యస్థంగా ఉన్నందున వాటిని సరి చేసేందుకు టైం తీసుకున్నామని అంటున్నారు. అందుకే పూర్తి స్థాయి బడ్జెట్ కూడా ప్రవేశ పెట్టలేదని చెబుతున్నారు. కేంద్ర సాయంతో వాటన్నింటి నుంచి గట్టేక్కేందుకు శతవిధాల ట్రై చేస్తున్నట్టు వెల్లడించింది. ఇప్పుడిప్పుడే పరిస్థితులు ఒడ్డుకు చేరుతున్నందున సూపర్ సిక్స్ అమలుపై ఫోకస్ చేసినట్టు ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. సూపర్ సిక్స్ అమలులో తల్లికి వందనం పథకంతోనే ప్రారంభించాలని భావిస్తున్నారు. జనవరిలో ఈ పథకం అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం. కాలేజీకి, స్కూల్‌కు వెళ్లే ప్రతి విద్యార్థి తల్లికి 15 వేల రూపాయలు చొప్పున ఇవ్వబోతున్నారు. ఇంటిలో ఎంత మంది వెళ్తే అంతమందికి ఇవ్వడానికి సిద్ధమవుతున్నారు. దీని కోసం 12 వేల కోట్లు ఖర్చు అవుతుందని ప్రభుత్వం లెక్కలు వేస్తోంది. ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా వివిధ స్కూల్స్, కాలేజీల్లో దాదాపు 80 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. వారందరికీ ఇస్తారా లేకుంటే అందులో ఇంకా కోతవిధిస్తారా అనేది తెలియాల్సి ఉంది. ఇప్పుడున్న వారందరికీ అమలు చేస్తే మాత్రం 12వేల కోట్లు కావాల్సి ఉంటుంది. వైసీపీ ప్రభుత్వం ఈ పథకాన్ని ఎంత మంది స్కూల్‌కు వెళ్లిన ఒక బిడ్డకు మాత్రమే 15 వేలు ఇస్తామని చెప్పారు. అందులో మూడు వేలు వరకు కోత విధించారు. దీనికి వివిధ కారణాలు చెప్పారు. స్కూల్ నిర్వహణకు వాటిని ఖర్చు చేస్తామని వెల్లడించారు. గతేడాది వైసీపీ ప్రభుత్వం ఈ పథకం కింద రూ.6394 కోట్లు ఖర్చు పెట్టింది. కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి సూపర్ సిక్స్ ఎప్పటి నుంచి అమలు చేస్తారని వైసీపీ ప్రశ్నిస్తోంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలులో ప్రభుత్వం విఫలమైందని ఆరోపిస్తూ వస్తోంది. విద్యా సంవత్సరం ప్రారంభమై ఉన్ని నెలలు అవుతున్నా ఇంత వరకు తల్లికి వందనం ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నిస్తూ వస్తోంది. టీడీపీ కూడా దానికి కౌంటర్ ఇచ్చింది. 2019 మేలో అధికారం చేపట్టి జగన్ మోహన్ రెడ్డి 2020 జనవరిలో అమ్మ ఒడి పథకాన్ని అణలు చేశారని గుర్తు చేశారు. డేటా, ఆర్థిక వనరులు సమకూర్చుకునేందుకు టైం తీసుకున్నామని చెబుతున్నారు.

## టాస్ పబ్ పై పోలీసుల దాడి

## కస్టమర్లు, యువతులు అరెస్టు

**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలోని.. టాస్ పబ్పై వెస్ట్ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించారు. నిబంధనలకు విరుద్ధంగా యువతులతో పబ్లో అసభ్యకరమైన నృత్యాలు చేయిస్తుండగా.. పోలీసులు రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్నారు. పబ్కు కస్టమర్లను ఆకర్షించేందుకు 42 మంది యువతులతో నిర్వాహకులు అసభ్యకరమైన నృత్యాలు చేయిస్తున్నారని పోలీసులు వెల్లడించారు. అశ్లీలంగా డ్యాన్సులు చేయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారన్నారు. ఈ ఘటనపై బంజారాహిల్స్ పోలీసులు పబ్పై కేసు నమోదు చేశారు. దాడి చేసిన సమయంలో పబ్లో మె?త్తం 100 మంది పురుషులను... 42 మంది మహిళలను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్కు తరలించారు. పబ్ కు వచ్చే కస్టమర్లకు ఎరగా యువతులు పబ్ నిర్వాహకులు ఈ యువతులను పబ్ కు వచ్చే కస్టమర్లకు ఎరగా వేస్తున్నారు. కస్టమర్లతో చనువుగా ఉంటూ డాన్సులు వేస్తూ వారితోనే పాటు మద్యం సేవిస్తున్నట్లు నటిస్తారు. కానీ వారు తాగేది కూల్ డ్రింక్స్ మాత్రమే... కానీ కస్టమర్ లతో మాత్రం మద్యం తగుతున్నట్లు నమ్మిస్తారు. చివరిగా వారి బిల్లులోనే యువతులు తాగిన బిల్లును కలిపి కస్టమర్ల జేబులకు చిల్లుపెడుతున్నారు.

# భారత్‌తో టెస్ట్ సిరీస్.. దేశవాళీ క్రికెట్ బాట పట్టిన స్టార్క్, స్మిత్





**హైదరాబాద్ పెన్ పవర్:** భారత్, ఆస్ట్రేలియా మధ్య జరగబోయే ప్రతిష్టాత్మకమైన బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ 2024-25 టెస్ట్ సిరీస్ నవంబర్ 22 నుంచి జనవరి 3 వరకు జరుగుతుంది. రోహిత్ శర్మ కెప్టెన్ గా ఐదు టెస్టుల సిరీస్ ఆడేందుకు ఆస్ట్రేలియాలో భారత్ పర్యటిస్తుంది. ఆస్ట్రేలియాలో జరిగిన చివరి రెండు బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలు భారత్ గెలుచుకుంది. దీంతో ఈ సారి ఆస్ట్రేలియా సొంతగడ్డపై ఎలాగైన ఈ ప్రతిష్టాత్మక సిరీస్ గెలుచుకోవాలని చూస్తుంది. దీని కోసం ఆస్ట్రేలియా స్టార్ క్రికెటర్లు దేశవాళీ క్రికెట్ ఆడనున్నారు. అక్టోబర్ 20 (ఆదివారం) నుంచి మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్‌లో షెఫీల్డ్ షీల్డ్ రెండో రౌండ్ మ్యాచ్ లు ప్రారంభం కానున్నాయి. ఈ టోర్నీలో ఆస్ట్రేలియా స్టార్లు స్టీవెన్ స్మిత్,మిచెల్ స్టార్క్ ఆడేందుకు సిద్ధమయ్యారు. న్యూ సౌత్ వేల్స్ ప్రకటించిన జట్టులో వీరిద్దరి పేరు ఉంది. స్టార్క్ చివరిసారిగా 2020-21 సీజన్‌లో షెఫీల్డ్ షీల్డ్ మ్యాచ్ ఆడాడు. మరోవైపు స్మిత్ 2021 తర్వాత తొలి సారి దేశవాళీ క్రికెట్ ఆడబోతున్నాడు. ఆస్ట్రేలియా టెస్ట్,వన్డే కెప్టెన్ పాట్ కమిన్స్, జోష్ హేజిల్‌వుడ్ షెఫీల్డ్ షీల్డ్‌కు అందుబాటులో ఉండట్లేదు. అయితే అక్టోబర్ 25న జంక్షన్ ఓవల్‌లో జరిగే వన్డే కప్ మ్యాచ్‌లో వీరు పాల్గొనే అవకాశం ఉంది. నవంబరు 4న పాకిస్థాన్‌తో మూడు వన్డే మ్యాచ్‌ల సిరీస్ కు కమ్మిన్స్, హేజిల్‌వుడ్ ఎంపికయ్యారు. దీంతో వీరిద్దరూ రెడ్ బాల్ క్రికెట్ ఆడే అవకాశం లేకుండా పోయింది. ఇంగ్లాండ్ పర్యటనలో గాయం కారణంగా తొలి రౌండ్ మ్యాచ్ లకు దూరమైన ఫాస్ట్ బౌలర్ అబాట్ తో పాటు నాథన్ లియాన్ అందుబాటులో షెఫీల్డ్ షీల్డ్ టోర్నీ ఆడనున్నారు.

**న్యూ సౌత్ వేల్స్ జట్టు:**
సీన్ అబాట్, జాక్సన్ బర్డ్, ఒల్లీ డేవిస్, జాక్ ఎడ్వర్డ్స్, మోయిసెస్ హెన్రిక్స్, సామ్ కాన్స్టాస్, నాథన్ లియోన్, నిక్ మాడిన్సన్, జాక్ నిస్బెట్, జోష్ ఫిలిప్, తన్వీర్ సంఘా, స్టీవెన్ స్మిత్, మిచెల్ స్టార్క్

# తలకు తగిలిన బంతి.. గ్రౌండ్‌లోనే కుప్పకూలిన విండీస్ క్రికెటర్



**హైదరాబాద్ పెన్ పవర్:** మహిళల టీ20 ప్రపంచ కప్ లో భాగంగా వెస్టిండీస్, న్యూజిలాండ్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్ లో బాధాకర సంఘటన జరిగింది. శుక్రవారం (అక్టోబర్ 18) షార్జా వేదికగా జరిగిన ఈ మ్యాచ్ లో వెస్టిండీస్ ఫాస్ట్ బౌలర్ చినెల్లే హెన్రీ తలకు గాయమైంది. డాటిన్ వేసిన ఇన్నింగ్స్ 12 వ ఓవర్లో న్యూజిలాండ్ బ్యాటర్ అమేలియా కెర్ భారీ షాట్ ఆడింది. టైమింగ్ సరిగా కుదరకపోవడంతో బంతి లాంగాన్ దిశగా వెళ్ళింది. బంతి బాగా గాల్లోకి లేవడంతో లాంగాన్ లో ఫీల్డింగ్ చేస్తున్న హెన్రీ క్యాచ్ పట్టడానికి ముందుకు వచ్చింది.

క్యాచ్ పడదామని రెండు చేతులు చాపింది. బంతిని సరిగా అంచనా వేయలేకపోవడంతో అది వచ్చి ఆమె తల ముందర భాగంలో బలంగా తగిలింది. దీంతో ఈ విండీస్ ప్లేయర్ అక్కడికక్కడే కుప్పకూలింది. ఫ్లడ్ లైట్స్ ఆమె కళ్ళలో పడిన కారణంగా ఆమె క్యాచ్ అందుకోలేకపోయి ఉండవచ్చని తెలుస్తుంది. ఫిజియో వచ్చి ఆమెను మైదానం నుండి బయటకు తీసుకెళ్లాడు. కీలకమైన సెమీ ఫైనల్లో హెన్రీ బ్యాటింగ్ కు దిగలేదు. బౌలింగ్ లో నాలుగు ఓవర్ల స్పెల్ పూర్తి చేసి 24 పరుగులు మాత్రమే ఇచ్చింది. ఈ మ్యాచ్ విషయానికి వస్తే ఆల్‌రౌండ్ షోతో ఆకట్టుకున్న న్యూజిలాండ్.. విమెన్స్ టీ20 వరల్డ్ కప్‌లో మూడోసారి ఫైనల్లోకి ప్రవేశించింది. బ్యాటింగ్‌లో జార్జియా ప్లిమర్ (33), సుజీ బేట్స్ (26), బౌలింగ్‌లో ఈడెన్ కార్సన్ (3/29) రాణించడంతో.. శుక్రవారం జరిగిన రెండో సెమీస్‌లో కివీస్ 8 రన్స్ తేడాతో వెస్టిండీస్‌పై గెలిచింది. టాస్ నెగ్గిన న్యూజిలాండ్ 20 ఓవర్లలో 128/9 స్కోరు చేసింది. లక్ష్య ఛేదనలో న్యూజిలాండ్ 120 పరుగులకే పరిమితమైంది.

# కెప్టెన్‌గా బాబర్ అజామ్ రాజీనామా.. రిజ్వాన్‌కు పాకిస్థాన్ పగ్గాలు



**హైదరాబాద్ పెన్ పవర్:** పాకిస్థాన్ స్టార్ బ్యాటర్ బాబర్ అజామ్ పాకిస్థాన్.. వన్డే, టీ20 కెప్టెన్సీకి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. బ్యాటింగ్ మీద దృష్టి పెట్టేందుకే అతను ఈ నిర్ణయం తీసుకున్నాడని తెలిపాడు. 2024 టీ20 వరల్డ్ కప్ లో పాకిస్థాన్ గ్రూప్ దశలోనే ఇంటిదారి పట్టడంతో బాబర్ తన కెప్టెన్సీకి గుడ్ బై చెప్పాడు. దీంతో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఇప్పుడు కొత్త కెప్టెన్ ను వెతికే పనిలో ఉంది. ఇందులో భాగంగా వికెట్ కీపర్-బ్యాట్స్‌మన్ మహ్మద్ రిజ్వాన్ కు కెప్టెన్సీ రేస్ లో ముందున్నాడు. ప్రస్తుతం పాకిస్థాన్ జట్టులో మహ్మద్ రిజ్వాన్ అనుభవమున్న ఆటగాడు. గత కొంతకాలంగా సూపర్ ఫామ్ లో ఉన్నాడు. వికెట్ కీపర్ కావడం అతనికి కలిసి వస్తుంది. పాకిస్థాన్ సూపర్ లీగ్ లో తమ జట్టు ముల్తాన్ సుల్తాన్స్ ను కెప్టెన్ గా అద్భుతంగా నడిపించాడు. దీంతో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు రిజ్వాన్ కు కెప్టెన్సీ ఇవ్వనున్నట్టు సమాచారం. అతను కెప్టెన్ అవ్వడం దాదాపుగా ఖరారైనట్టు సమాచారం. త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది. పాకిస్థాన్ క్రికెట్ బోర్డ్ సెలెక్టర్లు ఇటీవల పీసీబీ ఛైర్మన్ మొహ్సిన్ నఖ్వీతో సమావేశమయ్యారు. ఆస్ట్రేలియా పర్యటనకు జట్టును ఖరారు చేయడానికి వైట్-బాల్ హెడ్ కోచ్ గ్యారీ కిర్‌స్టెన్ నుండి సలహా కోరారు. ప్రస్తుతం పాకిస్థాన్ స్వదేశంలో ఇంగ్లండ్‌తో టెస్ట్ సిరీస్ ఆడుతుంది. ఈ సిరీస్ లో చివరిదైన మూడో టెస్టు అక్టోబర్ 28న ముగుస్తుంది. ఆ తర్వాత రోజే పాకిస్థాన్ ఆస్ట్రేలియాలో పర్యటించాలి. దీనికి సంబంధించిన పాక్ జట్టును మరికొన్ని రోజుల్లో ప్రకటించనున్నారు. ఆస్ట్రేలియాతో సిరీస్ తో పాటు జింబాబ్వే, దక్షిణాఫ్రికాపై పాక్ వైట్ బాల్ సిరీస్ ఆడుతుంది.

# ఇటు వీరమల్లు..అటు ఓజీ..కానీ ఒకేసారి కాదు!

సోనాక్షి సిన్హా డ్రెస్ మీరు స్టైలిష్ లుక్ కలలు కంటారు





కరిష్మా శర్మ యొక్క పూజ్యమైన క్లిక్‌లు



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇటు వీరమల్లు..అటు ఓజీ..కానీ ఒకేసారి కాదు! ఇటు 'హరి హర వీరమల్లు'.. అటు 'ఓజీ' షూటింగ్ ఏక కాలంలో జరుగుతున్నాయా? రెండు చిత్ర యూనిట్ లు పరుగులు పెట్టి పనిచేస్తున్నారా? అంటే అవుననే తెలుస్తోంది. ప్రస్తుతానికి పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ రాజకీయం నుంచి రిలీవ్ అయ్యారు. మొన్నటివరకూ తిరుపతి లడ్డు కల్తీ వ్యవహారం లో పవన్ బిజీగా ఉన్నారు. వైకాపా పార్టీ తీరును ఎండగట్టే పనిలో బిజీ అయ్యారు. ఇప్పుడా వ్యవహారం ఓ కొలిక్కి రావడంతో పవన్ రిలాక్స్ అవుతున్నారు. దీంతో ఆయన యధావిధిగా మళ్లీ షూటింగ్ కి హాజరవుతున్నారు. ముందుగా డేట్లు ఇచ్చిన ప్రకారం 'హరిహర వీరమల్లు' షూటింగ్ కే హాజరవుతున్నారు. తాడేపల్లి సమీపంలో ప్రత్యేకంగా వీరమల్లు సెట్లు వేసి షూటింగ్ చేస్తోన్న సంగతి తెలిసిందే. లడ్డు వ్యవహారానికి ముందు ఓ షెడ్యూల్ పూర్తి చేసారు. తాజాగా కొత్త షెడ్యూల్ కూడా అదే సెట్ లో ప్రారంభం అవ్వడంతో షూట్ కి వెళ్తున్నారు. పవన్ డేట్లు ఇవ్వడమే మహాభాగ్యంగా భావించిన మేకర్స్ ఏమాత్రం సమయం వృద్ధా చేయకుండా చకచకా చిత్రీకరణ పూర్తి చేసే పనిలో ఉన్నారు. వీరమల్లు షూటింగ్ కి సంబంధించి పవన్ కళ్యాణ్ మరికొన్ని రోజులు సెట్స్ కి హాజరైతే ఆయన అక్కడ నుంచి రిలీవ్ అవుతారు. అటుపై వెంటనే ఓజీ షూట్ లో పాల్గొంటారు. ఈ లోగా 'ఓజీ' టీమ్ మిగతా సన్నివేశాల చిత్రీకరణపై దృష్టి పెట్టి పనిచేస్తోంది. పవన్ వచ్చిన దగ్గర నుంచి కేవలం ఆయనపైనే షూట్ ఉంటుంది. 'ఓజీ' కి సంబంధించి కొన్ని నైట్ సన్నివేశాలు కూడా ఉన్నాయట. దీనిలో భాగంగా పవన్ నైట్ కూడా షూటింగ్ కి హాజరు కావాల్సి ఉంది. ఎలా లేదన్నా? డిసెంబర్ ముగింపు కల్లా ఈ రెండు సినిమాల షూటింగ్ పూర్తవుతుంది. అటుపై పవన్ 2025 లో 'ఉస్తాద్ భగత్ సింగ్' కి డేట్లు కేటాయించే అవకాశం ఉంటుంది. 'ఓజీ'..'వీరమల్లు' చిత్రాలు వచ్చే ఏడాది రిలీజ్ అవుతాయి.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com